Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

9440662699

రాజధాని వార్తలు
RAJADHANI VARTALU

ఏపీ రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అది సరైన పద్ధతి కానే కాదు
- పి. హుస్సేన్ ఖాన్, యమ్.యస్.సి, ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu.com
9440662699

అమరావతి, సంపుటి(Vol) : 7 సంచిక (Issue):96, పేజీలు (Pages) :8 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily) గురువారం,16-10-2025

9440662699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI: APTEL/2019/77985 స్థాపితం:2015

# సమిష్టి కృషివల్లే రాష్ట్రానికి గూగుల్ రాక - నారా లోకేష్



- సమిష్టి కృషివల్లే రాష్ట్రానికి గూగుల్‌రాక...అందరం గర్వపడాల్సిన సమయం
- 20లక్షల ఉద్యోగాల సాధనకు కట్టుబడి నిరంతరం శ్రమిస్తున్నాం
- ఇకపై ప్రాజెక్టులకు సంబంధించి ప్రతివారం ఎనౌన్స్ మెంట్లు ఉంటాయి
- 17నెలల్లో ఇన్వెస్టిమెంట్ ఎట్రాక్ట్ స్టేట్ గా ఆంధ్రప్రదేశ్ ను తయారుచేశాం
- గూగుల్ వాళ్లకు కూడా రాష్ట్రానికి రావద్దని మెయిళ్లు పెట్టారు
- వైసిపి రాష్ట్రానికి హానికరం... వారి వల్ల అంతా విధ్వంసమే
- విలేకరుల సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్

**రాజధాని వార్తలు, అమరావతి:** చరిత్ర సృష్టించాలన్నా, తిరగరాయాలన్నా కేవలం చంద్రబాబునాయుడు వల్లే సాధ్యమని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఉండవల్లి నివాసంలో బుధవారం ఉదయం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... చంద్రబాబుగారు 2014-19 నడుమ ఇండియా లార్జెస్ట్ ఆటోమోటివ్ ఎఫ్ డిఐ కియా తెచ్చారు. ఇప్పుడు ఆ చరిత్రను తిరగరాస్తున్నాం. ఇండియా సింగిల్ లార్జెస్ట్ ఎఫ్ డిఐ ఇన్వెస్టిమెంట్ ఇన్ హిస్టరీ, ఎపిలో గూగుల్ 15బిలియన్ డాలర్లు పెట్టుబడి పెడుతుంది. అమెరికా వెలుపల గూగుల్ లార్జెస్ట్ డేటా సెంటర్ ఇది. అనేక దేశాలు, రాష్ట్రాల్లో అధ్యయనం చేసి ఎపికి వెళ్తేనే స్పీడ్ ఆఫ్ డూయింగ్ వల్ల పెట్టుబడి పెట్టగలం, ఇబ్బంది ఉండదని గ్రహించి వారు రాష్ట్రానికి వచ్చారు. గూగుల్ రాక ఎపి గెలుపు కాదు, భారతదేశం గెలిచింది. గతంలో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రూపురేఖలు మార్చినవిధంగానే... ఇప్పుడు గూగుల్ విశాఖ రూపురేఖలు మార్చబోతోంది. ఇది కేవలం ఒక్క డాటా సెంటర్ గురించి మాత్రమే కాదు. కేబుల్ ల్యాండింగ్ స్టేషన్, రెన్యువబుల్ ఎనర్జీ, ఎఐకి సంబంధించి అనేక అనుబంధ కంపెనీలు విశాఖకు వస్తాయి. కొన్ని నివేదికల ప్రకారం దీనిద్వారా 25రెట్ల ఆర్థిక ప్రభావం ఉంటుంది. అలాంటి ఎకనమిక్ యాక్టివిటీ గూగుల్ చేయబోతోంది. ఈ ఒక్క పెట్టుబడివల్ల 1,88,000 ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు లభిస్తాయి. స్థానిక ఆర్థిక వ్యవస్థపై అయిదేళ్లలో రూ.48వేలకోట్ల ప్రభావం చూపుతుంది.

### గూగుల్ కోసం చట్టాల్లో సవరణలు చేశాం

సెప్టెంబర్ 2024లో గూగుల్ ప్రతినిధులు విశాఖకు వచ్చినపుడు డాటాసెంటర్ స్థలం చూపించాను. నెలతర్వాత నేను అమెరికా గూగుల్ క్లౌడ్ లీడర్ షిప్ ను కలిశాను. అనంతరం నవంబర్ లో వారు ముఖ్యమంత్రిగారిని కలిశారు. ఆ సమయంలో గూగుల్ ప్రతినిధి బృందం ఎపిలో కాకుండా దేశంలోనే కొన్ని చట్టాలను సవరించాలని కోరారు. దీనిపై నేను అశ్వనీ వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లాను. ఈ అంశంపై ముఖ్యమంత్రి గారు పలుమార్లు నిర్మలా సీతారామన్ ను కలిశారు. ప్రధాని మంత్రి గారిని గూగుల్ పెట్టుబడిపై రెండుసార్లు కలసి చర్చించిన తర్వాత చట్టాల్లో అవసరమైన సవరణలు చేశారు. అందువల్లే ఇంతపెద్ద ఇన్వెస్టిమెంట్ ఎపికి, భారతదేశానికి వచ్చింది. ఐటి సెక్రటరీ భాస్కర్, కార్తికేయ మిశ్రా వంటి సీనియర్ అధికారులు ఈ ప్రాజెక్టు కోసం గ్రౌండ్ వర్క్ చేశారు. అందరం కలసికట్టుగా సమన్వయంతో పనిచేసి విశాఖపట్నానికి ఈ భారీ పెట్టుబడి తెచ్చాం. ఎపి సాధించింది, భారతదేశం సాధించింది, ఇది అందరం గర్వపడాల్సిన సమయం. ఈరోజు ప్రపంచమంతా భారతదేశం గురించి మాట్లాడుతోంది. భారీ పెట్టుబడి ఆంధ్రప్రదేశ్ కు ఎలా వచ్చిందని చర్చించుకుంటున్నాం.

### అభివృద్ధి వికేంద్రీకరణే మా లక్ష్యం

మా లక్ష్యం ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ. కియామోటారుతో అనంతపురాన్ని మొబిలిటీ వ్యాలీగా చేసి చూపించాం. నార్త్ అనంతపురం, కర్నూలులో ఇప్పటికే పెద్దఎత్తున రెన్యువబుల్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజి పెట్టుబడులు వస్తున్నాయి. కర్నూలులో రెండు కొత్త సిమెంట్ ఫ్యాక్టరీలకు అనుమతులు ఇచ్చాం. మరో అయిదారు సిమెంట్ ఫ్యాక్టరీలు తెస్తాం. చిత్తూరు, కడపజిల్లాల్లో ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్ తీర్చిదిద్దుతున్నాం. ఇప్పటికే అనేక పెట్టుబడులు వచ్చాయి. నెల్లూరు జిల్లా శ్రీసిటీలో మా ప్రభుత్వం వచ్చాక అనేక పెట్టుబడులు తీసుకువచ్చాం. ఎల్జీ ఎలక్ట్రానిక్స్ పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టింది. ఇప్పటికే దేశంలో 50శాతం ఎసిలు ఎపిలో తయారవుతున్నాయి, డైకిన్, బ్లూస్టార్ విస్తరణకు వెళ్తున్నారు, అవి పూర్తయితే 80శాతానికి చేరుకునే అవకాశం ఉంది. స్పేస్ సిటీ రావాలన్న ఉద్దేశంతో ఇండియా స్పేస్ ఎక్స్ సంస్థ స్కై రూట్ కు 300 ఎకరాలు, ఎకరా 5లక్షలకు ఇచ్చాం. ప్రకాశం జిల్లాలో రిలయన్స్ సిబిజి పై పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతోంది. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ వస్తోంది. జనవరి నుంచి క్వాంటమ్ కంప్యూటర్ కు సంబంధించి ఎకోసిస్టమ్ ఇక్కడకు తీసుకువస్తున్నాం. ఉభయగోదావరి ఆక్వా పరిశ్రమలను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నాం. డిఫెన్స్ సంస్థలను తీసుకువస్తున్నాం. లిఉత్తరాంధ్రకు భారీఎత్తున పెట్టుబడులులి ఉత్తరాంధ్రకు భారీఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. ఆర్సెలర్ మిట్టల్ వారి ఇండియా లార్జెస్ట్ స్టీల్ ప్లాంట్, గూగుల్, టిసిఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్, రహేజా, రహేజా వంటి నిర్మాణసంస్థలు, మెడికల్ డివైస్, ఫార్మా సంస్థలు వచ్చాయి. అన్నిప్రాంతాలను సమగ్రాభివృద్ధి చేసి 2024నాటికి ఎపిని 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజాప్రభుత్వం అడుగులు వేస్తోంది. క్లస్టర్ బేస్డ్ విధానంలో వర్టికల్, హారిజంటల్ ఇంటిగ్రేషన్ తో ముందుకెళ్తున్నాం. 100 కి.మీ.ల పరధిలో ఎకో సిస్టమ్ అభివృద్ధి చేస్తున్నాం. ప్రధాన సంస్థల అనుబంధ యూనిట్లన్నీ ఆ చుట్టుపక్కల వచ్చేవిధంగా చర్యలు తీసుకుంటున్నాం. హారిజంటల్ విభాగంలో స్కిల్ డెవలప్ మెంట్, ఎక్విప్ మెంట్, టెస్టింగ్ వంటివాటికి ప్రాధాన్యతనిస్తున్నాం. అందుకే జోన్ లవారీగా అభివృద్ధి చేస్తున్నాం. క్లస్టర్ బేస్డ్ అప్రోచ్ తో ముందుకెళ్తున్నాం.

### ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా గ్రేటర్ విశాఖ

గ్రేటర్ విశాఖ ఎకనమిక్ కారిడార్ ను 1ట్రిలియన్ డాలర్ ఎకానమీ చేయాలన్నదే మా లక్ష్యం. ఇందుకోసం ప్రత్యేక అధికారులను నియమించి, ఇంటిగ్రేటెడ్ ప్రణాళికలు (ఎయిర్ పోర్టు, రైల్వే, రహదారులు) రూపొందిస్తున్నాం. హైదరాబాద్ అభివృద్ధికి 30ఏళ్లు పడితే, పదేళ్లలోనే విశాఖను అదేతరహాలో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. విశాఖ, అమరావతి, రాయలసీమ ఎకనమిక్ కారిడార్ లను ప్రపంచస్థాయి అత్యుత్తమ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. దీనిపై ముఖ్యమంత్రి గారు స్పష్టత ఇచ్చారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ లో ఎపి నెం.1గా నిలబడుతుంది. ఎంఓయులను పట్టించుకోకుండా నేరుగా ఎగ్జిక్యూషన్ కే వెళ్తున్నాం. ఆర్సెలర్ మిట్టల్ తో ఇప్పటికీ ఎంఓయు లేదు, నవంబర్ లో భూమి పూజ చేస్తున్నాం. టిసిఎస్ కు ఎంఓయు లేకపోయినా నవంబర్ లో ప్రారంభించబోతున్నాం.

### ఐటి రంగంలో 5లక్షల ఉద్యోగాలు

రాష్ట్రానికి వచ్చే ప్రాజెక్టులపై నిరంతరం ఫాలో అప్ చేస్తున్నాం. చాలామంది దావోస్ వెళ్లి ఏంచేశారని అడిగారు. దావోస్ లో గూగుల్ క్లౌడ్ సిఇఓను ముఖ్యమంత్రి గారు కలిశారు. నేను ముంబాయి వెళ్లినపుడు టిసిఎస్ చైర్మన్ చంద్రశేఖరన్ తో పలు ప్రాజెక్టుల పురోగతిపై చర్చించాను. పెట్టుబడుల కోసం క్రియాశీలకంగా, చురగ్గా ముందుకెళ్తున్నాం. టాప్ -10 ఇన్వెస్టర్స్ లిస్ట్ నా బ్యాగులోనే ఉంటుంది. ప్రతివారం వాటిని మా కార్యాలయం ఫాలో అప్ చేస్తుంది. ప్రతి ప్రాజెక్టుకు ఒక వాట్సాప్ గ్రూప్ కూడా ఏర్పాటుచేశాం. రిలయన్ సిబిజి పరిశ్రమకు ఒక వారం అప్ డేట్ రాకపోతే నేనే రంగంలోకి దిగుతున్నా. బాబు సూపర్ 6 తొలి హామీ 20లక్షల ఉద్యోగాలకు కట్టుబడి ఉన్నాం. ఈ లక్ష్యసాధనకు అహర్నిశలు కష్టపడుతున్నాం. ఒక్క ఐటి రంగంలోనే 5లక్షల ఉద్యోగాలు కల్పించాలని చాలెంజ్ గా తీసుకున్నాం. రాబోయేరోజుల్లో ప్రతి వారం కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన ఎనౌన్స్ మెంట్ ఉంటాయి. రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు 17నెలలు మంత్రులందరం కలసి పనిచేస్తున్నాం, అహర్నిశలు కష్టపడుతున్నాం. 2019-24 నడుమ ఎవరూ ఎపిలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చేవారు కాదు. వారి హయాంలో కేవలం విధ్వంసమే. మేం వచ్చాక 17నెలల్లో ఇన్వెస్టిమెంట్ ఎట్రాక్ట్ స్టేట్ గా ఎపి మారింది. ఇందుకు ప్రధాన కారణం డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ కారణం. డిల్లీలో ప్రధాని ప్రధాని మోడీ, ఎపిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కలసికట్టుగా కృషిచేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం సంస్కరణలు తేగా, ఒక్క ఫోన్ కొడితే ఎపిలో అమలు చేస్తారనే నమ్మకం వారిలో కలిగింది. లేబర్ రిఫామ్స్ ను కేవలం 15రోజుల్లో చేసి చూపించాం. మేం అనుకున్నది సాధించాలంటే ప్రజల సహకారం చాలా అవసరం. ఎపిని అన్నిరంగాల్లో నెం.1గా చేసేందుకు ప్రజలు మాతో కలసిరావాలని మంత్రి లోకేష్ కోరారు.

### చంద్రబాబు విజన్ తోనే పెట్టుబడుల రాక

విలేకరుల ప్రశ్నలకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ... విశాఖలో డేటా సెంటర్ల ఏర్పాటుకు ప్రత్యేక కారిడార్ ఏర్పాటుచేశాం. గూగుల్ డాటా సెంటర్ భారీఎత్తున బహుళ ఆర్థిక ప్రభావం చూపుతుంది. ఈ ప్రభావం 25రెట్లవరకు ఉండవచ్చని అంచనా. విజనరీ లీడర్ వల్లే ఇది సాధ్యమైంది. మేము టిసిఎస్, కాగ్నిజెంట్ లకు మాత్రమే ఎకరా రూపాయికి భూములిచ్చాం. ఇంకెవరికైనా ఇచ్చామని నిరూపిస్తే రాజీనామా చేస్తానని కౌన్సిల్ లో చాలెంజ్ చేశా. ఆ రెండు సంస్థలు 25వేల ఉద్యోగాలు కల్పిస్తాయి, వాటివల్ల 15వేల కోట్ల విలువైన ఆర్థిక కార్యకలాపాలు సాగుతాయి. వీటివల్ల యావత్తు ఎకో సిస్టమ్ లో మార్పు వస్తుంది. హైదరాబాద్ లో రహేజాకు నాలెడ్జి సిటీ ఎందుకు అన్నారు, ఈరోజు అక్కడ లక్షమంది పనిచేస్తున్నారు. విమర్శకుల మాట వింటే అది వచ్చేది కాదు. చంద్రబాబు విజన్ ఉంది కాబట్టే పెట్టుబడులు రప్పించ గలుగుతున్నాం.

ప్రజలు విజనరీకి, ప్రిజనరీకి తేడా గమనించాలి. చంద్రబాబు కృషివల్ల ఎపి తలసరి ఆదాయం పెరిగింది. గతంలో విజన్ 2020 అమలుతో హైదరాబాద్ అనూహ్యంగా అభివృద్ధి సాధించింది. సైబరాబాద్, ఐఎస్ బి, శంషాబాద్ ఎయిర్ పోర్టు విజన్ తోనే సాధ్యమయ్యాయి. ఈరోజు తెలంగాణా ఆదాయంలో ఒక్క శంషాబాద్ ఎయిర్ పోర్టుతోనే 12శాతం వాటావస్తోంది. ప్రిజనరీ లక్షణం వచ్చిన పెట్టుబడులు చెడగొట్టడం, తరిమేయడం. డేటా సెంటర్ తో ఏదో అయిపోతుందని ప్రచారం చేస్తున్నారు. టిసిఎస్, కాగ్నిజెంట్ పై వైసిపి వాళ్లతో పిల్ వేయించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తే సమస్య ఏమిటో అర్థం కావడం లేదు.

### వచ్చేనెలలో కీలక ఎనౌన్స్ మెంట్స్

నవంబర్ లో మరికొన్ని కీలక ఎనౌన్స్ మెంట్ ఉంటాయి. విమర్శకుల మాటలు పట్టించుకుంటే ఆనాడు హైదరాబాద్ కు ఐఎస్ బి వచ్చేది కాదు. ఈరోజు ఒక్క ఇన్వెస్టిమెంట్ పక్కరాష్ట్రానికి వెళ్తుంటే నేనే రంగంలోకి దిగుతున్నా. వర్టికల్, హారిజంటల్ ఇంటిగ్రేషన్ అయితేనే వైబ్రంట్ ఎకోసిస్టమ్ అభివృద్ధి చెందుతుంది. నవంబర్ లో శుభవార్తలు ఉంటాయి. గూగుల్ సంస్థ సౌత్ ఈస్ట్ ఏసియాలో పెట్టుబడి పెట్టాలని భావించినపుడు నేను వారిని అప్రోచ్ అయ్యాను. గూగుల్ క్లౌడ్ ప్రతినిధులతో సంప్రదించాను. కేంద్రం, రాష్ట్రాల్లో 3,4 పాలసీ సమస్యలు ఉంటే పరిష్కరించాం. ఎపిలో ఇప్పుడు డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. మేము ఇతర రాష్ట్రాలతో పెట్టుబడుల విషయంలో పోటీ పడుతున్నాం. గూగుల్ రాకతో భారత్ గెలిచింది. మేకిన్ ఇండియా పాలసీపై ప్రధాని సీరియస్ గా పనిచేస్తున్నారు. పరిశ్రమలకోసం ఇతర రాష్ట్రాలతో పోటీపడటంలో తప్పులేదు.

### ఆనాడు ప్యాలెస్ తప్ప ఒక్క పెట్టుబడిలేదు

జగన్మోహన్ రెడ్డి హయాంలో రూ. 700 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నాడు తప్ప రాష్ట్రానికి ఒక్క పెట్టుబడి రాలేదు. మేం వచ్చాక టిసిఎస్, ఎఎన్ఎస్ఆర్, సత్వా వంటి ఎన్నో పరిశ్రమలు తెచ్చాం. అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తున్నాం. ఆరోజు ఐటి మంత్రినిపెట్టుబడుల గురించి అడిగితే కోడిగుడ్డు కథలు చెప్పారు. విశాఖ ఐటి కంపెనీల ప్రతినిధులు కేవలం బస్సులు వేయమంటే అది కూడా చేయలేకపోయాడు. మేం వచ్చిన వెంటనే బస్సులు వేశాం. ఆయనకు డేటా సెంటర్ల గురించి ఏమి తెలుసు? విశాఖలో వైసిపి హయాంలో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ పెట్టారు. అప్పుడు కంపెనీ పేర్లు అడిగితే ఒక్క పేరు చెప్పలేకపోయారు. మేం కూడా వచ్చేనెలలో పార్టనర్ షిప్ సమ్మిట్ పెడుతున్నాం. అయితే ఆ సమ్మిట్ కోసం ఆగకుండా వేగంగా ముందుకు వెళ్తున్నాం. గూగుల్ సంస్థ అయిదేళ్లలో 15 బిలియన్ల పెట్టుబడి పెడుతుంది. వారికి డేటా సెంటర్ పాలసీ ప్రకారం క్యాపిటల్ సబ్సిడీ ఇస్తాం. ఎపిఈఆర్ సి నిర్ణయించిన టారిఫ్ పై విద్యుత్ సబ్సిడీ ఇస్తాం. లిఎపిలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్లి ఎపిలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ రాష్ట్రానికే కాదు, దేశానికే తలమానికం. గూగుల్ ను రప్పించేందుకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గారు పూర్తిస్థాయి మద్దతునిచ్చారు. విమానయాన పాలసీ, టెలికం రెగ్యులేషన్ పాలసీల మార్పుతో ఈరోజు దేశవ్యాప్తంగా ఆయారంగాలు అభివృద్ధి సాధించాయి. జాతీయ ప్రయోజనాల విషయంలో కేంద్రంతో కలసి పనిచేశాం. మున్ముందు ఎంతో వేగంగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది.

రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం వచ్చాక విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకున్నాం. బిపిసిఎల్ రిఫైనరీకి శంకుస్థాపన చేయబోతున్నాం. వచ్చేనెలలోనే ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ కు భూమిపూజ చేయబోతున్నాం, 17నెలల్లోనే ఇన్ని పనులు చేయగలిగాం. రాష్ట్ర యువతకు ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ ద్వారా ఎకోసిస్టమ్ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నాం. మెయిన్ హబ్ అమరావతిలో, నోడ్స్ మేజర్ సిటీల్లో పెట్టాం. సమర్థవంతంగా పనిచేసేందుకు యువ ఐఎఎస్ అధికారిని నియమించాం. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుచేసి మానిటర్ చేస్తున్నాం. నవంబర్ టిసిఎస్ క్యాంపస్, డిసెంబర్ కాగ్నిజెంట్ విశాఖకు వస్తున్నాయి. నిరంతర ఫాలో అప్ తోనే ఇది సాధ్యమవుతోంది.

### గూగుల్ తో కలసి ఎఐ నైపుణ్య శిక్షణ

రాష్ట్రంలోని యువతలో ఎఐ నైపుణ్యాలను పెంచేందుకు గూగుల్ తోపాటు టిసిఎస్, కాగ్నిజెంట్ తో కలసి పనిచేయాలని ఉన్నత విద్యాశాఖను ఆదేశించాం. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కూడా ఇందుకోసం కృషిచేస్తుంది. ప్రాజెక్టులు తేవడంతోపాటు సమాంతరంగా స్కిల్ డెవలప్ మెంట్ కూడా చేస్తాం. ఇప్పటివరకు రాష్ట్రానికి 125 బిలియన్ డాలర్ల పెట్టుబడుల కమిట్ మెంట్స్ వచ్చాయి. కొత్త పెట్టుబడులపై దృష్టిసారిస్తున్నాం. ఈనెల 18నుంచి 25 వరకు ఆస్ట్రేలియా వెళ్తున్నాం. కొందరు రాష్ట్రానికి రాకుండా చేసేందుకు గూగుల్ వాళ్లకు కూడా మెయిల్స్ పెట్టారు. గతంలో సింగపూర్ పారిశ్రామికవేత్తలకు కూడా ఇలాగే మెయిల్స్ పెట్టారు. అన్నిరంగాల్లో ఎపిని నెం.1 చేయాలన్నదే మా లక్ష్యం. గతంలో కంప్యూటర్ అన్నం పెడుతుందా, ఎయిర్ పోర్టుతో ఉద్యోగాలు వస్తాయా అన్నారు. చంద్రబాబు గారు బిల్ గేట్స్ గారిని కన్విన్స్ చేసి హైదరాబాద్ కు తీసుకువచ్చారు. ఈసారి సెక్టార్ లో మారింది, స్కేల్ పెద్దది. విద్యుత్ సంస్కరణల అమలుతో యూనిట్ 13పైసలు తగ్గించడం ద్వారా రాష్ట్ర ప్రజలకు రూ.800 కోట్లు లబ్ధి చేకూరింది. ఇంకా విద్యుత్ చార్జీలు తగ్గుతాయి. టాలెంటెడ్ యూత్, ట్రాక్ రికార్డు గల ముఖ్యమంత్రి, చౌకధరతో రెన్యువబుల్ ఎనర్జీ మా ప్రత్యేకతలు.

### విశాఖలో 6 గిగావాట్ల డాటా సెంటర్లు మా లక్ష్యం

ఇటీవల విశాఖపట్నంలో సిఫీ సంస్థ 500 మెగావాట్ల డాటా సెంటర్ కు భూమిపూజ చేసింది. రాబోయే రోజుల్లో విశాఖపట్నంలో 6గిగావాట్ల డాటా సెంటర్స్ ఏర్పాటుచేయాలన్నదే మా లక్ష్యం. ఇందుకోసం విశాఖపట్నం ఎకనమిక్ కారిడార్ పరిధిలో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తాం. 2014లో చంద్రబాబు గారు రెన్యువబుల్ ఎనర్జీకి పునాది వేశారు. పెద్దఎత్తున పెట్టుబడులు వచ్చాయి. పంప్డ్ స్టోరేజి ప్రాజెక్టులు వచ్చాయి. గత ప్రభుత్వం విశాఖలో వెయ్యి మెగావాట్ల థర్మల్ ప్రాజెక్టును చంపేసి యూనిట్ 18రూపాయల చొప్పున కొన్నారు. ఇప్పుడు గతంతో పోలిస్తే కేవలం 10శాతం మాత్రమే కొంటున్నాం. గత పాలకుల అసమర్థత వల్ల విద్యుత్ చార్జీలు పెరిగాయి. ట్రూ డౌన్ మా విధానం. మాది నాయుడు 4.0 టీమ్... ఫ్లెక్సిబిలిటీ ఉండటం వల్లే కలసి పనిచేస్తున్నాం. మేం భారతదేశం గర్వపడేలా పని చేస్తున్నాం. గత ప్రభుత్వం పిపిఎల రద్దు చేయడంతో ప్రజలు 9వేలకోట్ల భారం మోయాల్సి వచ్చింది. వారి చర్యలతో పలు ఆర్థిక సంస్థలు ఎపిలో పెట్టుబడులు రిస్క్ అనే పరిస్థితి కల్పించారు.

### పేద విద్యార్థులకు మేలు చేసేందుకే పిపిపి

మెడికల్ కాలేజిలను త్వరితగతిన పూర్తిచేసి పేద విద్యార్థులకు మేలు చేసేందుకు పిపిపి విధానాన్ని తెచ్చాం. మెడికల్ కాలేజి అన్ని కట్టాలంటే ఆర్థికంగా ఇబ్బందుల వల్ల ప్రభుత్వానికి సాధ్యం కాదు. అందుకే పిపిపి విధానం తెచ్చాం. గతంలో పేద విద్యార్థులకు 42శాతం సీట్లు ఇస్తే, పిపిపి కళాశాలల్లో 50శాతం సీట్లు నిరుపేదలకు ఉచితంగా ఇవ్వాలని చెప్పాం. నాణ్యత పెంచాలి, మెరుగైన అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. పిపిపి అంటే అమ్మకం కాదు. మేం ప్రభుత్వ ఆస్తులను అమ్మడం లేదు. కేవలం పెట్టుబడిదారులను అభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నాం. ఈ విషయంలో వైసిపి వారికి క్లారిటీ లేదు. పిపిపిలో పనిచేస్తున్న ఎన్టీఆర్ వైద్య సేవ మంచిదైనపుడు మెడికల్ కాలేజిలు తప్పెలా అవుతాయి.

### వైసిపి ఆంధ్రరాష్ట్ర ఆరోగ్యానికి హానికరం.

అయిదేళ్ల వైసిపి పాలనలో తీవ్రంగా నష్టపోయాం. సానుకూల దృక్పథంతో మేం ముందుకెళ్తున్నాం. వైసిపి నాయకులకు తెలిసిన పరిశ్రమలు ఉన్నా ఆహ్వానిస్తాం. మంచి కంపెనీలు ఉంటే రప్పించి ఆ క్రెడిట్ మీరే తీసుకోండి. దీనివల్ల ఆంధ్రరాష్ట్రం గెలుస్తుంది. ప్రాంతీయ విద్వేషాలు, కులాల మధ్య చిచ్చుపెడితే మాత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తి లేదు.

rajadhanivartalu.com
9440662699

Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699


# రాజధాని వార్తలు
# RAJADHANI VARTALU


ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 96 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

గురువారం, 16 - 10 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం: 2015

## ఏపీకి ప్రధాని నరేంద్ర మోదీ.. షెడ్యూల్ వివరాలివే..



**అమరావతి, (రాజధాని వార్తలు):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం నాడు కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించి ఇప్పటికే షెడ్యూల్ ఖరారైంది. అధికారిక సమాచారం ప్రకారం.. ప్రధాని మోదీ గురువారం ఉదయం 10 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో కర్నూలు ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో సున్నిపెంట వెళ్తారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి భ్రమరాంబ గెస్ట్ హౌస్‌కు చేరుకుంటారు. అక్కడ ఫ్రెషప్ అయి.. ఉదయం 11.15 గంటలకు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకుంటారు. స్వామివార్ల దర్శనం అనంతరం మధ్యాహ్నం 12.10 గంటలకు శివాజీ మహారాజ్ స్ఫూర్తి కేంద్రాన్ని ప్రధాని సందర్శిస్తారు. ఈ కార్యక్రమం ముగిసిన తరువాత ప్రధాని మోదీ మళ్లీ సున్నిపెంటకు చేరుకుం టారు. అటునుంచి హెలికాప్టర్‌లో నన్నూరు రాగ మయూరి గ్రీన్ హిల్స్ ఎలిప్యాడ్ వద్దకు వెళ్తారు. మధ్యాహ్నం 2.30 గంటలకు సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తరువాత మధ్యాహ్నం 3 గంటలకు అక్కడ నిర్వహించే భారీ బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొంటారు. ఈ సభ అనంతరం 4.50 నిమిషాలకు కర్నూలు ఎయిర్‌పోర్టుకు వెళ్లి.. అక్కడి నుంచి ఢిల్లీకి తిరుగు పయనం అవుతారు.

## ఇండస్ట్రియల్ పార్ట్‌నర్‌షిప్ డ్రైవ్ పోస్టర్‌ను విడుదల చేసిన కలెక్టర్

**గుంటూరు, (రాజధాని వార్తలు):** ఏపీఐఐసీ – ఇండస్ట్రీ పార్ట్‌నర్‌షిప్ డ్రైవ్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా జిల్లాలో విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ పోస్టర్‌ను కలెక్టర్ మంగళవారం విడుదల చేశారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న భాగస్వామ్య సదస్సులో భాగంగా ఈ పోస్టర్ విడుదల జరిగింది. భాగస్వామ్య సదస్సుపై సంబంధిత వర్గాల్లో అవగాహన, భాగస్వామ్యం కల్పించదానికి అక్టోబర్ 15 నుండి నవంబరు 15వ తేదీ వరకు, నెల రోజులపాటు కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ చెప్పారు. భాగస్వామ్య సదస్సులో జిల్లా నుండి ఎక్కువ మంది భాగస్వామ్యం ఉండాలని కోరారు. నెల రోజుల పాటు జరిగే కార్యక్రమంలో ప్రతిరోజు వివిధ అంశాలను చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఏపీఐఐసీ – ఇండస్ట్రియల్ పార్ట్‌నర్‌షిప్ డ్రైవ్ భాగంగా విస్తృత కార్యక్రమాలు ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. పరిశ్రమల వృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ సమానంగా సాగాలని ఇందులో భాగంగా జిల్లా పరిధిలో పరిశ్రమల ఆధునికీకరణ, పర్యావరణ పరిరక్షణ, పరిశ్రమల అభివృద్ధి,



శుభ్రత కార్యక్రమాలను ప్రోత్సహించే దిశగా జరుగుతుందని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధి ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వాహక ఇంజనీరు ఎం.డి.నజీనా బేగం, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ డాక్టర్ ఎం.ఎల్ నరసింహారావు, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఏ. జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని ఏపీ పర్యటన.. కొత్త అవకాశాలకు ద్వారమన్న మంత్రి



**కర్నూలు, (రాజధాని వార్తలు):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లపై మంత్రి అచ్చెన్నాయుడు బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సహచర మంత్రులు వంగల పూడి అనిత, అనగాని సత్యప్రసాద్, గుమ్మడి సంధ్యారాణి, కోఆర్డినే షన్ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష జరిపారు. వేదిక, భద్రత, పార్కింగ్, నీటి సదుపాయాలపై చర్చించారు. సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై చర్చించారు. ప్రతి శాఖ అధికారులు, కూటమి నేతలు సమన్వయంతో పనిచేయాలని సూచనలు చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సక్రమ ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సభ విజయ వంతం కోసం క్షేత్రస్థాయిలో సమర్థ ప్రణాళికలు అమలు చేయాలని తెలిపారు. ప్రధాని పర్యటన రాష్ట్ర అభివృద్ధికి కొత్త అవకాశాల ద్వారమన్నారు. ప్రజల్లో ఉత్సాహం నింపి సభను చారిత్రాత్మకంగా మార్చాలని పిలుపునిచ్చారు. ప్రధాని పర్యటన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నూతన దిశా నిర్దేశం అవుతుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కాగా.. రేపు ప్రధాని మోదీ ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో కర్నూలు ఎయిర్ పోర్టుకు రానున్నారు. అక్కడ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో సుండిపెంట వెళ్లనున్నారు ప్రధాని. రోడ్డు మార్గంలో శ్రీశైలం భ్రమరాంబ గెస్ట్ హౌస్‌కు చేరుకుంటారు. ఉదయం 11.15 గంటలకు శ్రీశైలం ఆలయంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను మోదీ దర్శించుకుంటారు. మధ్యాహ్నం 12.10 శివాజీ మహారాజ్ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం సుండిపెంటకు చేరుకొని అక్కడ నుంచి హెలికాప్టర్‌లో నేరుగా నన్నూరు రాగ మయూరి గ్రీన్ హిల్స్ హెలీప్యాడ్‌కు వస్తారు. మధ్యాహ్నం 2.30 గంటలకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో ప్రధాని పాల్గొంటారు. మధ్యాహ్నం మూడు గంటలకు ప్రధాన మంత్రి బహిరంగ సభ జరగనుంది. సాయంత్రం 4:05 గంటలకు కార్యక్రమం ముగించుకుని కర్నూలు ఎయిర్ పోర్ట్‌కు చేరుకుని అక్కడ నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళతారు.

## దీపావళి పండుగ తర్వాత కూడా ప్రజల్లోకి పన్ను తగ్గింపు అంశాన్ని మరింతగా తీసుకెళ్లాలని ఆదేశించిన సీఎం

**అమరావతి, (రాజధాని వార్తలు):** ప్రభుత్వ శాఖలు అందించే పౌర సేవలు, ఆర్టీజీఎస్ పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. ఆర్టీజీఎస్ కేంద్రంలో వివిధ శాఖలు అందించిన సేవలు ప్రజా సంతృప్త స్థాయిపై సమీక్షించిన ముఖ్యమంత్రి. సమీక్షకు హాజరైన సమాచార శాఖ మంత్రి కె.పార్థసారథి, ఐటీ, ఆర్టీజీఎస్, ఎక్సైజ్ శాఖల అధికారులు. జీఎస్టీ 2.0 సంస్కరణల కారణంగా ప్రజలకు కలిగిన ప్రయోజనాలు, లబ్ధి తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్న సీఎం చంద్రబాబు. నిత్యావసరాలు, ఇతర ఉత్పత్తులపై పన్నులు తగ్గిన అంశంపై గిరిజన ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని సూచించిన సీఎం.



దీపావళి పండుగ తర్వాత కూడా ప్రజల్లోకి పన్ను తగ్గింపు అంశాన్ని మరింతగా తీసుకెళ్లాలని ఆదేశించిన సీఎం.

## నేడు ఏపీలో ప్రధాని పర్యటన... నేతలతో సీఎం టెలికాన్ఫరెన్స్



**అమరావతి, (రాజధాని వార్తలు):** ఏపీలో గురువారం ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు, నంద్యాల, కర్నూలు జిల్లా కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలతో సీఎం మాట్లాడారు. ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా నేతలకు పిలుపునిచ్చారు ముఖ్యమంత్రి. రేపు ప్రధానమంత్రి నరేంద్రమోదీ శ్రీశైలం, కర్నూలు పర్యటనలను గ్రాండ్ సక్సెస్ చేద్దామన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ విధానాలతో రాష్ట్రానికి అనేక ప్రయోజనాలు చేకూరుతున్నాయని తెలిపారు. కేంద్ర సహకారంతో అనేక పాలసీలు, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రానికి పెద్దఎత్తున లాభం చేకూరుతోందని అన్నారు. ఏపీలో గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేసేందుకు ఢిల్లీలో నిన్న గూగుల్ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని ఇది చారిత్రాత్మక నిర్ణయమని హర్షం వ్యక్తం చేశారు సీఎం. 1998లో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రాకతో ఐటీ ఎకో సిస్టం ఏర్పడి.. నాలెడ్జి ఎకనామీకి పునాది పడిందని గుర్తు చేశారు. ఏపీకి గూగుల్ డేటా హబ్ రావటంలో ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్ణవ్ చొరవ ఉందన్నారు. గూగుల్ రావడానికి ఐటీ మంత్రి లోకేష్ ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ ప్రతినిధులతో సంప్రదించి రాష్ట్రానికి వచ్చేలా చేశారన్నారు. అతిపెద్ద ఏఐ డేటా హబ్ ఏర్పాటుకు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ముందుకు వచ్చిందని.. దేశంలోనే ఇది అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అని సీఎం పేర్కొన్నారు. విభజనతో ఎదుర్కొన్న ఇబ్బందుల కంటే గత పాలకులు చేసిన విధ్వంసంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని వ్యాఖ్యలు చేశారు. పాలనా పరంగా అనేక తప్పులు చేశారని... వాటిని సరి చేయడానికే చాలా సమయం పట్టిందన్నారు. యోగాంధ్ర, అమరావతి రీస్టార్ట్ లాంటి కార్యక్రమాలను విజయవంతం చేశామన్నారు. ఇప్పుడు ప్రధాని మోదీ పాల్గొనే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేద్దామని పిలుపునిస్తున్నట్లు తెలిపారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో ఒక్కో కుటుంబానికి రూ.15 వేలు ఆదా అవుతుందన్నారు. నెక్స్ జెన్ సంస్కరణలపై నెల్లాళ్లుగా విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. రాయలసీమకు పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొస్తున్నామని.. సీమ జిల్లాలు ఉద్యావన పంటలకు కేంద్రంగా మారాయన్నారు. రాష్ట్రంలో పోర్టులు, రైల్వేల కనెక్టివిటీ ద్వారా సంపద సృష్టి జరుగుతోందని అన్నారు ముఖ్యమంత్రి. గత పాలకులు సీమలోని సాగునీటి ప్రాజెక్టులకు కనీసం 2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. రాయలసీమ టూరిజం డెస్టినేషన్‌గా మారుస్తామని ప్రకటించారు. తిరుపతి, శ్రీశైలం, గండికోట లాంటి ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధనే లక్ష్యంగా అంతా పనిచేయాలని సూచించారు. గురువారం కూడా ప్రధాని రూ.13 వేల కోట్ల విలువైన ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని తెలిపారు. కర్నూలులో జీఎస్టీపై ప్రధాని సభకు సభకు వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందన్నారు. గ్రామ స్థాయి నుంచి మూడు పార్టీల నేతలు సమన్వయంతో ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. కూటమి నేతలంతా కలిసి ఓ మోడల్ స్టేట్‌గా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపాలని అన్నారు. ప్రధాని మోదీ రాకతో శ్రీశైల క్షేత్రానికి ఒక మహర్దశ రాబోతోందని చెప్పుకొచ్చారు. తిరుమల తర్వాత జ్యోతిర్లింగం, శక్తిపీఠం ఉన్న క్షేత్రంగా శ్రీశైలం అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఇక గూగుల్ సంస్థను ఏపీకి తేవటంలో సీఎం, మంత్రి నారా లోకేష్ కృషి ప్రశంసనీయమని టెలికాన్ఫరెన్స్‌లో మంత్రులు, నేతలు కొనియాడారు.

## మొలకలచెరువు నకిలీ మద్యం కేసులో మరో కీలక పరిణామం

**చిత్తూరు, (రాజధాని వార్తలు):** మొలకలచెరువు నకిలీ మద్యం తయారీ కేసులో అరెస్టై మదనపల్లి జైల్లో రిమాండ్‌లో ఉన్న పది మంది నిందితులను ఎక్సైజ్ పోలీసుల కస్టడీకి అనుమతించింది తంబళ్లపల్లి కోర్టు. మూడు రోజుల కస్టడీకి న్యాయస్థానం అనుమతించింది. కోర్టు అనుమతితో గురువారం ఉదయం తమ కస్టడీలోకి తీసుకోనున్నారు ఎక్సైజ్ పోలీసులు. ఈనెల 5వ తేదీ అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించిన పది మందిని సమగ్ర విచారణ నిమిత్తం తమ కస్టడీకి ఇవ్వాలని వారం రోజులకు ముందే తంబళ్లపల్లె కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు ఎక్సైజ్ పోలీసులు. బుధవారం విచారణ అనంతరం మూడు రోజుల కస్టడీకి అనుమతించింది న్యాయస్థానం. ఇప్పటివరకు మొత్తం 23 మందిపై



కేసు నమోదు చేశారు ఎక్సైజ్ పోలీసులు. నకిలీ మద్యం తయారీ కేసులో మొత్తం 15 మంది నిందితులని అరెస్ట్ చేశారు పోలీసులు. ఈ కేసులో మరో 8 మంది నిందితులు అరెస్ట్ కావాల్సి ఉంది.

## ప్రధాని మోదీ ఏపీ పర్యటనలో అప్రమత్తంగా ఉండాలి : డీజీపీ హరీష్ కుమార్ గుప్తా

**కర్నూలు జిల్లా, (రాజధాని వార్తలు):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ కర్నూలు జిల్లా పర్యటనలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశించారు. పోలీసు అధికారులు ప్రణాళిక ప్రకారం సమన్వయంతో పని చేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రధాని పర్యటన సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసుకోవాలని సూచించారు. ప్రధాని మోదీ పర్యటనపై కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అడిషనల్ డీజీ ఎన్.మధుసూదన్ రెడ్డి, ఐజీ శ్రీకాంత్, డీఐజీలు కోయ ప్రవీణ్, గోపీనాథ్ జెట్టి, సెంథిల్ కుమార్, సత్యయేసు బాబు, ఫక్కీరప్ప కాగినెల్లి, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పాల్గొన్నారు. ప్రధాని మోదీ పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యల ఏర్పాట్లపై డీజీపీ పలు సూచనలు చేశారు. ఎవరికీ ఇబ్బందులు కలుగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. ప్రధాని పర్యటనలో ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో



పని చేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రధాని పర్యటన సాఫీగా, ప్రశాంతంగా జరిగేలా గట్టి చర్యలు చేపట్టాలని ఆజ్ఞాపించారు. సామాన్య ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. వీవీఐపీలు వెళ్లేంత వరకు ఎక్కడ ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలు జారీ చేశారు.

# సీనియర్ అసిస్టెంట్ సువర్ణ సేవలు అభినందనీయం : డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పొందిన గుండాబత్తిన సువర్ణ సేవలు అభినందనీయమని డిప్యూటీ డైరెక్టర్ పి వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. నెల్లూరులోని డిఐపిఆర్‌వో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ జి.సువర్ణ సూపరింటెండెంట్‌గా పదోన్నతి పొంది ఒంగోలులోని సమాచార శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకుల వారి కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ మేరకు బుధవారం నెల్లూరులోని కార్యాలయంలో ఆత్మీయ అభినందన సభ ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఐపిఆర్‌వో కార్యాలయ అధికారులు, సిబ్బంది సువర్ణ పనితీరును ప్రశంసించారు. ఆమె పదోన్నతి పొందడం పట్ల ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ గృహిణిగా, ఉద్యోగిగా సువర్ణ పనితీరు మహిళలందరికీ ఆదర్శమని కొనియాడారు. ఎన్‌జివో సంఘం మహిళా ఉద్యోగుల జాయింట్ సెక్రటరీగా కూడా ఆమె ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నట్లు చెప్పారు. ఆమె సూపరింటెండెంట్‌గా మంచి పనితీరు కనబరిచి కార్యాలయానికి మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా డీడీ వేణుగోపాల్‌రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఇ శివశంకర్‌రావు, డివిజనల్ పిఆర్‌వో రవికుమార్, ఏపిఆర్‌వో రవీంద్రబాబు, సీనియర్ అసిస్టెంట్ ఖాదర్‌మస్తాన్, పిఆర్‌వో వినోద్‌కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీకి మరిన్ని పర్యాటక ప్రాజెక్టులు కేటాయించండి

**- కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను కోరిన పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ - ఉదయ్ పూర్‌లో అన్ని రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులతో 2వ రోజు జరిగిన సమావేశంలో కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు ఏపీ ప్రతిపాదనలు సమర్పించిన మంత్రి కందుల దుర్గేష్ - తిరుపతిలో కల్నరీ ఇన్ స్టిట్యూట్, అమరావతిలో పర్యాటక భవన్, రాజమహేంద్రవరంలో నేషనల్ స్కూల్ డ్రామా కేటాయించాలని అభ్యర్థన - త్వరలోనే తిరుపతి, విశాఖపట్నంలను ప్రపంచ పర్యాటక గమ్యస్థానాలుగా అభివృద్ధి చేస్తామని కేంద్రం హామీ**
**- ఏపీ పర్యాటక విధానం భేష్ అని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ప్రశంసలుమంత్రి కందుల దుర్గేష్ వివరణపై సంతృప్తి వ్యక్తం వేసిన కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్**







**ఉదయ్ పూర్, (రాజధాని వార్తలు):** గ్లోబల్ డెస్టినేషన్ సెంటర్‌లుగా తిరుపతి, విశాఖల అభివృద్ధితో పాటు త్వరలోనే ఏపీకి మరిన్ని పర్యాటక ప్రాజెక్టులు వచ్చే అవకాశముందని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. రాజస్థాన్‌లోని ఉదయ్ పూర్‌లో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులతో రెండవ రోజు జరిగిన సమావేశంలో ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ఏపీ ప్రతిపాదనలు వెల్లడించారు. ప్రధానంగా తిరుపతిలో కల్నరీ ఇన్ స్టిట్యూట్, అమరావతిలో పర్యాటక భవన్, రాజమహేంద్రవరంలో నేషనల్ స్కూల్ డ్రామా కేటాయించాలని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను మంత్రి కందుల దుర్గేష్ అభ్యర్థించారు. ఇందుకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత పర్యాటక భవన్ తెలంగాణలోనే ఉండిపోయిందని ఈ క్రమంలో ఏపీకి మంజూరు చేయాల్సిందిగా మంత్రి దుర్గేష్ కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో నిర్మించ తలపెట్టిన అత్యాధునిక పర్యాటక భవన్ కు త్వరితగతిన ఆమోదం తెలిపితే తగిన సదుపాయాలు ఏర్పాటు చేస్తామని, తద్వారా పర్యాటకులకు అవసరమయ్యే సమాచారం లభించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఏపీ పర్యాటక విధానం భేష్ అని కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ప్రశంసలు కురిపించారు. కాన్ఫరెన్స్‌లో మంత్రి కందుల దుర్గేష్ వివరణపై సంతృప్తి వ్యక్తం చేశారు.

అంతకుముందు అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులతో కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ గ్రూప్ ఫోటో దిగారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట ప్రత్యేకంగా భేటీ అయి రాష్ట్ర పర్యాటకాభివృద్ధికి సహకరించాలని కోరారు.

ఇప్పటికే వివిధ పథకాల ద్వారా రాష్ట్ర పర్యాటకాభివృద్ధికి సాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య సహృద్భావ వాతావరణంలో చర్చలు జరిగాయని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.

# ఆర్మీ మేజర్‌కు నివాళులర్పించిన జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు



**గుంటూరు, (రాజధాని వార్తలు):** రాజస్థాన్‌లోని సైనిక స్థావరంలో యుద్ధ విన్యాసాలు చేస్తూ గుంటూరు సంగడిగుంటకు చెందిన తేజ్ భరద్వాజ్ మరణించారు. మేజర్ భరద్వాజ్ అంత్యక్రియలు పూర్తి అధికార లాంఛనాలతో జరిగాయి. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పుష్పగుచ్ఛం పెట్టి ఘనంగా నివాళులు అర్పించారు. అంత్యక్రియల్లో జిల్లా కలెక్టర్‌తో పాటు స్థానిక శాసనసభ్యులు మహమ్మద్ నసీర్, గల్లా మాధవి, నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాల విద్యార్థుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతా : కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు

**అమరావతి, (రాజధాని వార్తలు):** విదేశీ విద్యా పథకం క్రింద అర్హులై ఉన్నత విద్య అభ్యసించేందుకు విదేశాలకు వెళ్ళిన కాపు, బలిజ, తెలగ మరియు ఒంటరి కులాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థుల తల్లితండ్రులు బుధవారం తాడేపల్లిలోని కాపు కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడుని కలిసి తమ సమస్యను వివరించారు. అనంతరం ఛైర్మన్‌తో వారు మాట్లాడుతూ విదేశాలలో ఉన్నత విద్య అభ్యశిస్తున్న అర్హులైన తమ పిల్లలకు విడుదల చేయవలిసిన విదేశీ విద్య ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని, తమ తరపున గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి బకాయి నిధులను విడుదల చేయవలిసిందిగా ఛైర్మన్ కి అర్జీలను అందించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు



విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

# గూగుల్ రాకతో ప్రపంచమంతా ఏపీ వైపు చూస్తోంది

**- అభివృద్ధి వికేంద్రీకరణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం - నాడు హైదరాబాద్, నేడు విశాఖ అభివృద్ధి సీఎం చంద్రబాబుకే సాధ్యం - డేటా సెంటర్ ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం**
**- సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ వేమిరెడ్డి**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ప్రపంచ స్థాయి సంస్థలను రాష్ట్రానికి తీసుకు వస్తూ అభివృద్ధి వికేంద్రీకరణను చేతల్లో చూపిస్తున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతున్నారని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. విశాఖపట్నం కేంద్రంగా 1.33 లక్షల కోట్ల పెట్టుబడితో గూగుల్ సంస్థ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుండటంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర అభివృద్ధిలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. రూ. 1.33 లక్షల కోట్ల పెట్టుబడులతో 2 లక్షల ఉద్యోగాలు రాష్ట్రానికి తీసుకువచ్చిన సీఎం చంద్రబాబు గారికి, మంత్రి నారా లోకేష్ గారికి, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర సాంకేతిక రంగంలో వినూత్న మార్పులు చోటు చేసుకుంటాయని, సాంకేతికంగా దేశంలో రాష్ట్రం తొలిస్థానంలో నిలుస్తుందన్నారు. ప్రపంచం మొత్తం నేడు సిటీ ఆఫ్ డెస్టినీ గా విశాఖ వైపు చూసేలా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చొరవ చూపారన్నారు. ప్రపంచంలో అమెరికా తర్వాత అతిపెద్ద, దేశంలోనే తొలి ఏఐ హబ్‌ను గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖలో ఏర్పాటు చేయబోతోందన్నారు. ఈ డేటా సెంటర్ ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు వ్యవసాయం, వైద్యం, విద్య రంగాలు మెరుగుపడతాయన్నారు. ఈ డేటా సెంటర్ అంతర్జాతీయ నెట్వర్కు కనెక్ట్ చేసి, దేశంలోని వివిధ ప్రాంతాల్లోని డిజిటల్ ఆధారిత వ్యవస్థలకు గూగుల్ అనుసంధానం చేయనుంది. దీంతో అంతర్జాతీయ స్థాయిలో విశాఖపట్నం కనెక్టివిటీ కేంద్రంగా మారనుందన్నారు.

# డక్కిలి ఎంఈఓ గారు మా బడి వైపు ఒక లుక్కెయ్యండి

**- డి.వడ్డిపల్లి పాఠశాలలో పాములు భయంతో విద్యార్థుల ఆందోళన - పట్టించుకోని ఉన్నతాధికారులు**

**డక్కిలి, (రాజధాని వార్తలు):** తిరుపతి జిల్లా డక్కిలి మండలం డి వడ్డీపల్లి గ్రామ పంచాయితీ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నంత పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల పరిస్థితి దయానియంగా తయారైంది. గ్రామంలో పాఠశాలలొ చదువుకుంటున్న పిల్లలకు స్కూల్ ప్రహరీ గోడ పక్కనే ఉన్నటువంటి చెట్లు బాగా పెరిగిపోయి పాఠశాల లోపలికి రావటంతో అక్కడి నుండి విష పురుగులు, పాములు స్కూల్ లోపలకి వస్తున్నాయని పిల్లలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ విషయంపై స్కూల్ హెడ్మాస్టర్, మండల ఎంఈఓ, పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో గమనార్హం. స్కూల్ ప్రాంగణంలో పిచ్చి చెట్లు పెరిగిపోయి దట్టమైన అడవిగా మారింది. స్కూల్ నుంచి నడచి వెళ్ళే దారిలో విషసర్పలు సంచరిస్తుఉండంతో విద్యార్థులు భయందోళనకు గురౌతున్నారు. కార్పొరేట్ స్కూల్‌కు ధీటుగా ప్రభుత్వ బడులు ఉన్నాయని అధికారుల సమావేశంలో చెప్పుకునే డక్కిలి మండల ఎంఈఓ నెలలో ఒక్కసారైనా మా బడి వైపు చూడమని చిన్నారులు, వారి తల్లిదండ్రులు కోరారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి స్కూల్లోని కనీస వసతులు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉన్నతాధికారులను చేపట్టాలని మా ఊరు బడిని శుభ్రం చేయమని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా నిర్లక్ష్యం చూపుతున్నారని దీనివలన పిల్లల






ప్రాణాలతోనే కాకుండా, వారి బంగారు భవిష్యత్తుపై ప్రభావం పడుతుందని, ఇకనైనా అధికారులు స్కూల్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేయించాలని విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు కోరుకొంటున్నారు.

# నెల్లూరులో ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** జిల్లా వైద్య కళాశాల నందు అంతర్జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమాన్ని మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా డీకే డబ్ల్యూ కాలేజ్ నుండి బైక్ ర్యాలీని శ్రీయుత జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల జెండా ఊపి ప్రారంభించగా డికెడబ్ల్యూ కాలేజీ నుండి స్టూడెంట్స్, అంగన్వాడీ కార్యకర్తలు, అంగన్వాడి చిన్నారులు, అంగన్వాడి బెనిఫిషరీస్, పేరెంట్స్ బైక్ ర్యాలీ చేస్తూ కెవిఆర్ పెట్రోల్ బంక్ మీదుగా బైక్ ర్యాలీ జరిగింది. ర్యాలీ ముగిసిన అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ర్యాలీకి హాజరైన విద్యార్థినులను ఉద్దేశించి అంతర్జాతీయ బాలిక దినోత్సవం గురించి ప్రసంగించారు. ర్యాలీ ముగిసిన తర్వాత జిల్లా వైద్య కళాశాల నెల్లూరునందు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధికారులు అయినటువంటి డిడి సోషల్ వెల్ఫేర్ పిడి. శ్రీమతి. శోభా రాణి, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ శ్రీ విజయ్ కుమార్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ ఎం శ్రీదేవి, డిప్యూటీ డిఇఓ వెంకటేశ్వర్లు నాయక్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి మరియు జిల్లా శిశు సంక్షేమ శాఖ సాధికారిక అధికారిని బి. హేనా సుజన్ హాజరవ్వడం జరిగింది. బి. హేనా సుజన్ మాట్లాడుతూ అంతర్జాతీయ బాలిక దినోత్సవంను రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 11 నుండి అక్టోబర్ 18 వరకు నిర్వహించాలని దీనిలో భాగంగా ఈ రోజున ఇక్కడ అంతర్జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించుకుంటున్నాం. ఈ సంవత్సరం అంతర్జాతీయ బాలిక దినోత్సవం థీమ్ "Invest in Girls Rights: Our Leadership, Our Well-being" (బాలిక హక్కుల్లో – మా నాయకత్వం, మా శ్రేయస్సు) అని తెలియజేశారు. బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత పట్ల ప్రతి కుటుంబం మరియు సమాజం బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు. బాలికలు సమాజ అభివృద్ధికి మూల స్తంభాలు అని, వారికి సమాన అవకాశాలు కల్పించడమే నిజమైన పురోగమనం అని చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, డిడి సోషల్ వెల్ఫేర్ పీడి, బీసీ వెల్ఫేర్, డిప్యూటీ డిఈఓ, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆఫీసర్ అంతర్జాతీయ బాలిక దినోత్సవం ఉద్దేశించి విద్యార్థినులు బాలికా శక్తి, బాలిక హక్కులు, మహిళా సాధికారత గురించి తెలియజేశారు. తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన పోటీలలో మొదట బహుమతి వచ్చిన వారికి డిక్షనరీలు బహుమతి ప్రధానం అధికారుల చేతుల మీద చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ నోడల్ ఆఫీసర్ వి.బి.అనురాధ, జిల్లా బాలల సంరక్షణ అధికారి బి సురేష్, జిల్లా మెడికల్ కాలేజీలోని నర్సింగ్ స్టూడెంట్స్, డీకే డబ్ల్యూ కాలేజ్ స్టూడెంట్స్, నెల్లూరు అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్, సిడిపిఓ అరుణ మరియు సూపర్వైజర్స్, అంగన్వాడి కార్యకర్తలు, ఓఎస్‌సి సిబ్బంది, ఐసిపిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వయంగా రంగంలోకి దిగిన నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత

**- నెల్లూరు టౌన్‌లో జరుగుతున్న నాకా బందిని పరిశీలించిన జిల్లా యస్.పి. అజిత వేజెండ్ల**




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో భాగంగా, రాత్రి పూట వాహనాల తనిఖీని తీవ్రతరం చేసి, రౌడీయిజం, దౌర్జన్యాలు, దోపిడీ, దొంగతనాల నిర్మూలించాలని, రోడ్డు ప్రమాదాల నివారణ, అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకట్ట వేయుటకు నాకా బంది నిర్వహించాలని ఆదేశించిన యస్.పి.. జిల్లా యస్.పి. ఆదేశాల మేరకు, 13.10.25 న రాత్రి 11.00 గంటల నుండి రాత్రి 1.00 గంట వరకు అన్ని కూడళ్ళు, హైవే, ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాలలో నాకా బంది నిర్వహించి, విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టగా, ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం, నాలుగు కాళ్ళ మండపం వద్ద, నెల్లూరు బ్యారేజ్ వద్ద, మెడికవర్ హాస్పిటల్, బుజ బుజ నెల్లూరు, అయ్యప్ప గుడి సెంటర్, కరెంట్ ఆఫీస్, ఆర్టీసీ బస్టాండ్, విఆర్‌సి తదితర ప్రాంతాలలో వాహనాల తనిఖీని స్వయంగా పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేసిన యస్.పి.. అనంతరం బీట్స్‌ను ఆకస్మిక తనిఖీ చేసి, బీట్ అధికారులకు పలు సూచనలు చేసిన యస్.పి.. జిల్లా వ్యాప్తంగా 52 ప్రదేశాలలో 1580 వాహనాలు తనిఖీ చేసి, ఓపెన్ డ్రింకింగ్-52 కేసులు 52 మందిపై, డ్రంక్ అండ్ డ్రైవ్ 17 కేసులు 17 మందిపై, 3-వాహనాలు సీజ్ చేసి, ఎంవి యాక్ట్ కేసులు 179 నమోదు, రూ.58,795/- ఫైన్ విధించారు. రౌడీ షీటర్లు మరియు అనుమానాస్పద వ్యక్తుల చర్యలపై నిఘా తీవ్రతరం చేయాలని, అర్ధరాత్రి వేళలో ప్రత్యేకంగా టౌన్ పరిధిలో రౌడీయిజం, దౌర్జన్యాలను నిర్మూలనకు వాహనాల తనిఖీ చేపట్టి సమగ్ర చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేసిన యస్.పి. జిల్లా ప్రజలకు భద్రత, భరోసా పెంపొందించడం మరియు రాత్రి సమయాల్లో రోడ్లపై శాంతిభద్రతలు నెలకొల్పడం లక్ష్యంగా జిల్లా పోలీసులు సమగ్ర చర్యలు చేపడుతున్న యస్.పి. ప్రజలు సురక్షితంగా మరియు శాంతియుతంగా నిద్రించేలా చూడడమే పోలీసుల ప్రధాన లక్ష్యం. తనిఖీలలో అనుమతి లేని ఆయుధాలు, కత్తులు, గంజాయి, అనుమతి లేని మద్యం, వస్తువులను గుర్తిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు. రాత్రి 10 గంటల తర్వాత ప్రధాన రోడ్లు, హైవేలపై రౌడీ షీటర్లు గానీ, ఎవరైనా వీధుల్లో సమూహంగా తిరిగినా, అనుమానాస్పదంగా ప్రవర్తించినా కఠిన చర్యలు తీసుకోబడతాయి. నేర ప్రవృత్తి జరిగే ప్రాంతాల్లో, కూడళ్ళలో, చెక్‌పోస్టుల ద్వారా వాహనాల తనిఖీని తీవ్రతరం చేసిన నెల్లూరు పోలీసులు. రాత్రి వేళల్లో తిరుగుతూ ప్రజలను భయభ్రాంతుల్ని చేసే రౌడీలపై కఠినంగా వ్యవహరిస్తామని పోలీసులు హెచ్చరించారు. జిల్లాలోని నేర ప్రవృత్తి గల ప్రాంతాలపై ఆధునిక సాంకేతిక పరికరాల ద్వారా నిఘా నిర్వహించడం జరుగుతుంది. క్రైమ్ ప్రోన్ ఏరియాలపై డ్రోన్ కెమెరాలను ఉపయోగించి నిరంతరం పర్యవేక్షిస్తూ, ఓపెన్ డ్రింకింగ్, పేకాట, గంజాయి సేవించే మరియు వ్యాపారులను అరికట్టుట, ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, రద్దీ ప్రాంతాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు, నేరాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టడం జరిగింది. జిల్లా సరిహద్దుల్లో అంతర్జిల్లా నేరాలను నియంత్రించడానికి అన్ని ప్రధాన రోడ్ల మీదుగా చెక్‌పోస్టుల ద్వారా నిఘాను పటిష్టం చేయుటకు ప్రణాళికలు. సరిహద్దు ప్రాంతాల్లోని ఇప్పటికే ఉన్న చెక్‌పోస్టుల సామర్థ్యాన్ని పెంపొందించడం, అవసరమైన ప్రాంతాల్లో కొత్తగా మొబైల్ చెక్‌పోస్టులను ఏర్పాటుకు సన్నాహాలు. అంతర్ జిల్లా పోలీసుల సమన్వయంతో నిరంతరం సమాచారం మార్పిడి, జిల్లా సరిహద్దుల్లో పటిష్టమైన తనిఖీల ఏర్పాటు, అక్రమ రవాణా నియంత్రణ మరియు నేరస్తుల గుర్తింపుకు సమగ్ర చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడి. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు గురించి గానీ, రౌడీయిజం గురించి గానీ సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు గానీ, డయల్ 112 కు గానీ తెలియచేయాలని ప్రజలకు సూచన. ప్రజల సహకారంతో మాత్రమే పూర్తి స్థాయి నేర నియంత్రణ సాధ్యమవుతుంది.

# ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ లక్ష్యం

**- నెల్లూరు 47వ డివిజన్ కార్పొరేటర్ పొట్లూరు రామకృష్ణ - 47వ డివిజన్‌లో "నారాయణ హాస్పిటల్ ఆన్ వీల్స్" వైద్య శిబిరం ఏర్పాటు - రూ. 3 కోట్ల వ్యయంతో అత్యాధునిక సాంకేతిక వైద్య పరికరాలతో ఆన్ వీల్స్ మెడికల్ వాహనం - వైద్య శిబిరం ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేసిన స్థానికులు - నిరుపేదలకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో సౌలభ్యంగా ఉంటాయన్న స్థానికులు**






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పర్యవేక్షణలో నారాయణ హాస్పిటల్ ఆన్ వీల్స్ వైద్య శిబిరాలు కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం సంతోషదాయకమని నెల్లూరు 47వ డివిజన్ కార్పొరేటర్ పొట్లూరు రామకృష్ణ అన్నారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 47వ డివిజన్ కుక్కల గుంట మహాలక్ష్మి గుడి సెంటర్ వద్ద నారాయణ హాస్పిటల్ ఆన్ వీల్స్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నారాయణ హాస్పిటల్స్ ఆన్ వీల్స్ పిఆర్‌ఓ నరసింహారెడ్డిని సంప్రదించి, 47వ డివిజన్ కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆరోగ్య సమస్యలకు వైద్యుల వద్ద సలహాలు తీసుకున్నారు. వైద్యులు ఉచితంగా షుగర్, బీపీ, స్కానింగ్, ఈసీజీ, కంటి పరీక్షలు వంటి పలు సేవలను అందించారు. ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా 47వ డివిజన్ కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సౌకర్యం కోసం రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ నగరంలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. మూడు కోట్ల రూపాయల విలువ చేసే అత్యధిక వైద్య పరికరాలతో కూడిన ఆన్ వీల్స్ మెడికల్ వాహనాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేకంగా నగరంలోని అన్ని డివిజన్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యం కోసం ఇలాంటి వైద్య శిబిరాలు తరచుగా ఏర్పాటు చేయడమే మంత్రి నారాయణ లక్ష్మన్నారు. నారాయణ హాస్పిటల్ బృందానికి, రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ ప్రజారోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్ని డివిజన్లో ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం నిరుపేద ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. 47వ డివిజన్ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ ప్రెసిడెంట్ చంగయ్య, యూనిట్ ఇంచార్జ్ రెహమాన్, రాజా, సెక్రటరీ దువ్వూరు నరేంద్ర, గిరిధర్, అల్లంపాటి వెంకటరమణ, దండపాణి సురేష్, బిఎల్‌సి పిల్ల ప్రసాద్, జహూర్ అహ్మద్, రాధాకృష్ణ, కల్యాణ్, ప్రసాద్, ముని కుమార్, జయశంకర్, ఆర్.వి.గిరి, రవి సింగ్, చంద్ర, సలీం, మెద శీను, ఏఎంసి డైరెక్టర్ బాబు, చంద్ర, చైతన్య సుమలత, సునీత, మహంకాళి సురేంద్ర, టిడిపి సీనియర్ నాయకులు, మహిళా టీమ్ సభ్యులు, స్థానిక ప్రజలు మరియు నారాయణ హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాల మనుగడకు ఆడబిడ్డలను కాపాడుకోవడం మనందరి బాధ్యత: జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

**- ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం**

**- లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు : కలెక్టర్**








**నెల్లూరు, (రాజధాని వార్తలు):** భవిష్యత్ తరాల మనుగడకు ఆడబిడ్డలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని జరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. నెల్లూరు నగరంలోని డికె డబ్ల్యు కళాశాల నుంచి కెవిఆర్ పెట్రోలు బంకు మీదుగా కొనసాగిన ర్యాలీలో అధికారులు, అంగన్‌వాడీ, వైద్యారోగ్యశాఖ సిబ్బందితో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. బాలికా విద్య లేకుంటే జగతికంతా మిధ్య, రేపటి తరాల ఆశాజ్యోతి ఆడపిల్ల, కూతురు కుటుంబానికి అందమైన కానుక, మానవజాతికి మూలం ఆడపిల్ల, ఆడపిల్లను కాపాడుకుందాం..అందమైన సమాజాన్ని నిర్మించుకుందాం వంటి నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ ఒక ఇంట్లో ఆడబిడ్డ చదువుకుంటే ఆ కుటుంబంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. ఆడపిల్ల ఇంటి వెలుగు అని, ఆమె అనుకుంటే ఏదైనా సాధించగలదని, కుటుంబం కోసం ఆమె చేసే త్యాగం మరెవ్వరూ చేయలేరని మహిళల ఔన్నత్యాన్ని, ప్రతిభాపాఠవాలను కలెక్టర్ కొనియాడారు. ఆడపిల్లల అభ్యున్నతికి కుటుంబం, సమాజం, ప్రభుత్వాలు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందన్నారు. నేటి పోటీ పరీక్షల్లో కూడా బాలికలు ముందంజలో ఉన్నారన్న కలెక్టర్, బాలికలకు మెరుగైన విద్యను అందిస్తే వారు సమాజానికి విజయాలు అందిస్తారన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. జిల్లాలోని ప్రైవేటు వైద్యశాలలు, ల్యాబ్‌లలో లింగనిర్ధారణ పరీక్షలు చేసినట్లు తమ దృష్టికి వస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. భవిష్యత్ తరాల కోసం ఆడబిడ్డలను అత్యంత జాగ్రత్తగా కాపాడుకోవడం సమాజంలోని ప్రతిఒక్కరి బాధ్యతగా కలెక్టర్ చెప్పారు. జిల్లాలో వారంరోజుల పాటు ప్రజలకు ఆడబిడ్డల గొప్పతనం తెలిసేలా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ హేనాసుజన్, డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సుజాత, బాలల సంరక్షణ అధికారి సురేష్, ఇంటర్ మీడియట్ ప్రాంతీయ అధికారి వరప్రసాద్, ఐసిడిఎస్, వైద్యారోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో పర్యటించిన కమిషనర్




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 24వ డివిజన్ కల్లూరుపల్లి, హౌసింగ్ బోర్డు కాలనీ, శ్రీలంక కాలనీ, ఆర్.డి.టి కాలనీ, ఇందిరమ్మ కాలనీ, గొలగమూడి రోడ్డు తదితర ప్రాంతాలలో మంగళవారం పర్యటించారు. డివిజన్ పరిధిలో జరుగుతున్న డ్రైన్ కాలువల నిర్మాణం పనులను కమిషనర్ పర్యవేక్షించారు. నిర్మాణ పనులను నాణ్యతతో నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. ఆర్.డి.టి కాలనీలో సీసీ రోడ్లు, డ్రైను కాలువలు, విద్యుత్ విధి దీపాలు తదితర మౌలిక వసతులను కల్పించాలని స్థానిక ప్రజలు కమిషనర్‌ను విజ్ఞప్తి చేయగా, రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ నిర్వాహకులతో సంప్రదించి నిధులను భాగస్వామ్యం చేసుకునేలా ప్రతిపాదనలను రూపొందించాలని కమిషనర్ అధికారులకు సూచించారు. స్థానిక ఇందిరమ్మ కాలనీ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన డ్రైను కాలువల నిర్మాణం పనులను కమిషనర్ పరిశీలించారు. గొలగమూడి రోడ్డులోని ప్రధాన మెగా డ్రైన్ కాలువ నిర్మాణాన్ని పూర్తి చేసి, రోడ్డు ఆక్రమణలు గురి కాకుండా పర్యవేక్షించాలని టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులకు కమిషనర్ సూచించారు. గొలగమూడికి వెళ్లే మార్గంలో ఇందిరమ్మ కాలనీ ప్రాంతంలో రోడ్డును ఆక్రమించి నిర్మించిన ఇళ్లు, దుకాణాలను తొలగించి వేయాలని కమిషనర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ అరవ శ్రీనివాసులు, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం, శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అక్టోబర్ 16న జాబ్ మేళా : జిల్లా ఉపాధి అధికారి శ్రీరామ్

**ఖమ్మం, (రాజధాని వార్తలు):** జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో ఉద్యోగాలు కల్పించుటకు అక్టోబర్ 16న గురువారం ఉదయం 10.00 గంటలకు గాంధీ చౌక్‌లోని కోటాక్ మహేంద్ర బ్యాంక్ పైన గల రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్, ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో సేల్స్ మేనేజర్ పోస్టులకు ఏదేని డిగ్రీ అర్హత గల 25 నుండి 40 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 25 వేల నుండి 40 వేల వరకు ఉంటుందని అన్నారు. మొత్తం 10 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల యువతీ, యువకులు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సంపాదకీయం

## ఈ ఘటనల రేపటి దృశ్యం ఏమిటి

భారతదేశంలో కొన్ని సంఘటనలు అనూహ్యంగా రాజకీయ పరిణామాలకు దారితీయడం కద్దు. ఇటీవల చోటుచేసుకున్న కొన్ని ఘటనల రాజకీయ పర్యవసానాలు ఎలా ఉంటాయో వేచి చూడాల్సి ఉన్నది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై బూటు దాడి కలిగించిన దిగ్భ్రమ నుంచి సమాజం తేరుకోకముందే హరియాణాలో పూరన్ కుమార్ అనే ఒక ఐపీఎస్ అధికారి ఆత్మహత్య చేసుకోవడం సంచలనంగా మారింది. ఈ రెండు ఘటనల మధ్య రాయబరేలీలో ఒక అమాయకుడిని చెట్టుకు కట్టి కొట్టి చంపారు. ఈ ముగ్గురూ దళితులే కావడం దేశంలో ఆ అణగారిన సామాజిక వర్గాల పరిస్థితిపై చర్చలకు దారితీస్తోంది. గ్వాలియర్ కోర్టులో అంబేడ్కర్ విగ్రహావిష్కరణను కొందరు అడ్డుకోవడం, ఒక న్యాయవాది అనుచిత వ్యాఖ్యలు చేయడం కూడా ఉద్రిక్తతలకు కారణమైంది. ఈ సంఘటనలు ఏ మార్పును సూచిస్తున్నాయి? పూరన్ కుమార్ ఆత్మహత్య తర్వాత సంభవించిన పరిణామాలతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ సోనేపట్‌లో జనవిశ్వాస్- జనవికాస్ కార్యక్రమంలో పాల్గొనవలసి ఉండగా తన పర్యటననే రద్దు చేసుకోవాల్సి వచ్చింది. ముఖ్యమంత్రి సైనీ పాల్గొనాల్సిన వాల్మీకి ఉత్సవాలను కూడా రద్దు చేశారు. పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకుంటూ రాసిన 9 పేజీల లేఖలో హరియాణాలో తాను ఎదుర్కొన్న కులవివక్షను, వేధింపులను ప్రస్తావించారు. డీజీపీతో సహా 12 మంది అధికారుల పేర్లను కూడా పేర్కొన్నారు. తనకు ప్రమోషన్లు రాకుండా అడ్డుకున్నారని, ప్రాధాన్యత లేని పోస్టింగులు ఇచ్చారని ఆయన ఆరోపించారు. తన భర్త ఆరోపణలు చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోనిపక్షంలో ఆయన భౌతిక కాయాన్ని పోస్ట్ మార్టమ్‌కు అప్పగించే ప్రసక్తి లేదని పూరన్ కుమార్ భార్య, ఐఏఎస్ అధికారి అమ్నీత్ కుమార్ పట్టుబడుతున్నారు. పూరన్ ఆత్మహత్య తర్వాత చండీఘడ్‌లో ఆయన నివాసాన్ని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో సహా రాజకీయ పార్టీల నేతలందరూ సందర్శించడం ప్రారంభించారు. బిహార్‌లో ఎన్డీఏ మిత్రపక్షంగా ఉన్న లోక్‌జనశక్తి నేత, కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ కూడా పూరన్ కుమార్ నివాసానికి వెళ్లి ప్రభుత్వ సంస్థల్లో కులఆధారంగా వివక్ష జరుగుతోందని విమర్శించారు. ఈ కుటుంబానికి న్యాయం జరగకపోతే ఏ దళిత కుటుంబమూ ప్రధాన స్రవంతిలో చేరేందుకు ముందుకు రాదని ఆయన అన్నారు. అక్టోబర్ 7న పూరన్ ఆత్మహత్య చేసుకోగా వారం రోజుల తర్వాత డీజీపీని సెలవుపై పంపించడం అనివార్యమయింది. అధికార వ్యవస్థలోను, రాజకీయాల్లోనూ కుల వివక్ష దేశంలో కొత్తది కాదు. పూరన్ కుమార్ ఆరోపణల్లో వాస్తవాలు ఏ మేరకు ఉన్నాయో, ఆయన నిజంగా వివక్ష వల్ల ఆత్మహత్య చేసుకున్నారో అన్నవి సరైన విచారణ జరిగినప్పుడే తేలుతుంది కాని ఈ దేశంలో కుల వివక్ష తీవ్రంగా ఉన్నదన్న వాస్తవాన్ని ఎవరూ కాదనలేరు. అదే సమయంలో వివిధ అణగారిన కులాలను దరి చేర్చుకోకుండా రాజకీయాల్లో విజయం సాధించలేమన్న విషయం కూడా ఆయా పార్టీలకు తెలుసు. 16 శాతం దళితులు ఉన్న హరియాణలో కుల రాజకీయాల ప్రాధాన్యం తెలిసినందువల్లే గత ఎన్నికల్లో ఎస్సీల్లో మరింత వెనుకబడిన వర్గాలకు ఎన్నికల ముందు 20 శాతం రిజర్వేషన్ కల్పించారు. అదే సమయంలో సెల్జా వంటి దళిత నేతలను కాంగ్రెస్ విస్మరించడం కూడా బీజేపీకి ఉపయోగపడింది. ఇప్పుడు అదే బీజేపీకి పూరన్ కుమార్ ఆత్మహత్య సమస్యలు తెచ్చిపెడుతోంది. నిజానికి హిందుత్వ ఆధారంగా అనేక కులాలను ఆకర్షించి బీజేపీకి ఓటు బ్యాంకు సాధించేందుకు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చాలా కాలంగా కృషి చేస్తోంది. 'రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఏ సిద్ధాంతానికీ బందీ కాదు. అది నిత్యం సమాజం అవసరాలకు తగ్గట్లుగా తనను తాను మార్చుకున్నందువల్లే అది దినదిన ప్రవర్థమానమవుతోంది' అని ఆర్ఎస్ఎస్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ పార్టీ సిద్ధాంతకర్త రాంమాధవ్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. కమ్యూనిస్టు పార్టీ కూడా వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్నది కాని ఆ పార్టీ క్షీణ దశలో ఉన్నదని, 21వ శతాబ్దంలో కమ్యూనిస్టు పార్టీ ఆవశ్యకత తగ్గిపోతుండగా ఆర్ఎస్ఎస్ ఆవశ్యకత పెరిగిపోతోందని కూడా ఆయన వ్యాఖ్యానించారు. ఒక మెజారిటీ మతం ఆధారంగా పనిచేస్తున్న ఆర్ఎస్ఎస్‌ను ఒక రాజకీయ పార్టీ అయిన కమ్యూనిస్టు పార్టీతో పోల్చవచ్చా అన్న విషయాన్ని పక్కన పెడితే ఏ సంస్థ ప్రభావాన్ని అయినా అది ఎన్ని సంవత్సరాలు పూర్తి చేసుకున్నది అన్న విషయం ఆధారంగా అంచనా వేయడం కష్టం. 11 సంవత్సరాల క్రితం కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ఆర్ఎస్ఎస్ విశేషంగా దోహదం చేసిందనడంలో సందేహం లేదు. అదే సమయంలో బీజేపీ అధికారంలో ఉన్నందువల్ల కూడా ఆర్ఎస్ఎస్ ప్రభావం పెరిగిందన్న విషయంలో కూడా అనుమానం లేదు. భారతీయ జనతా పార్టీ అభ్యున్నతికి ఆర్ఎస్ఎస్ కారణమైనందువల్ల మోదీ ప్రభుత్వం ఎదుర్కొనే ప్రశంసలనైనా, విమర్శలనైనా సంఘ్‌ను దృష్టిలో పెట్టుకోకుండా చేయడం సరైంది కాదేమో? ఒక రకంగా రాజగురువు పాత్రను సంఘ్ పోషిస్తుండడమే అందుకు కారణం. రాంమాధవ్ అన్నట్లు ఆర్ఎస్ఎస్ తనను తాను పరివర్తనం చేసుకుంటోంది. బీజేపీకి, ఆర్ఎస్ఎస్‌కూ పెద్ద తేడాలేని విధంగా ఈ మార్పు జరుగుతోంది. అనేకమంది బీజేపీ నేతలు ఆర్ఎస్ఎస్ శిక్షణా శిబిరాల్లో పాల్గొంటున్నారు. ఆర్ఎస్ఎస్‌ను ఒక ఎన్జీవోగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పినప్పటికీ ప్రభుత్వంపై దాని ప్రభావాన్ని విస్మరించలేము. ఆర్ఎస్ఎస్, దాని అనుబంధ సంస్థలు మారుమూల ప్రాంతాల్లో కూడా రాజకీయ కార్యకలాపాల్లో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. బూత్ స్థాయి మేనేజ్‌మెంట్ నుంచి బీజేపీ నేతల మధ్య విభేదాలు తొలగించేందుకు కూడా ఆ సంస్థ ప్రయత్నిస్తోంది. వివిధ రాజకీయ పార్టీల మధ్య పొత్తులు సంఘ్ వల్లే ఏర్పడుతున్నాయి.

# కోనసీమ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికలు




**అమలాపురం, (రాజధాని వార్తలు):** ఏపిఆర్ఎస్ఏ కలక్టరేట్ యూనిట్, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా నూతన కార్యవర్గం కొరకు ఎన్నికలు నిర్వహించడమైనది. ఈ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రెసిడెంట్ కె.కాశీ విశ్వేశ్వరరావు, పరిపాలన అధికారి అసోసియేట్ ప్రెసిడెంట్ ఎన్.భారతి, డిప్యూటీ తహశీల్దార్, వైస్ ప్రెసిడెంట్ 1- వై.ఎస్.ఆంజనేయ వర్మ, సీనియర్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ 2- కె.సాయి కుమార్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్-3- జి.సత్యనారాయణ నాయక్, డ్రైవర్ జనరల్ సెక్రెటరీ- సిహెచ్.వంశీకృష్ణ, డిప్యూటి తహశీల్దార్ జాయింట్ సెక్రటరీ 1- జె.స్వర్ణ, డిప్యూటీ తహశీల్దార్ మండపేట జాయింట్ సెక్రటరీ2- ఎ.రాముడు, సీనియర్ అసిస్టెంట్ జాయింట్ సెక్రటరీ 3- జిఇవి.ప్రసాద్, ఓఎస్ ట్రెజరర్- పి.బి.వి.ఎస్.కిషోర్, సీనియర్ అసిస్టెంట్ ఇసి మెంబర్-1 ఎం.నితిన్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ ఇసి మెంబర్-2 పి.పాపారావు, ఓఎస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎలక్షన్ అధికారిగా వి.డి.డి.వర ప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్, కలక్టరేట్ సదరు ఎన్నికల్లో వాసా సామ్యూల్ దివాకర్, తహశీల్దార్ మరియు డి శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దార్ అయినవిల్లి జిల్లా చైర్మన్, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొని నూతనంగా ఎన్నుకోబడిన కలక్టరేట్ యూనిట్, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏపిఆర్ఎస్ సభ్యులను అభినందించడం జరిగింది.

# అనధికార మద్యం, నాటు సారా జిల్లాలో కనపడకూడదు - జిల్లా కలెక్టర్ - ఎస్.రాం సుందర్ రెడ్డి

### - బెల్ట్ షాప్ నిర్వాహకులపై నాన్ బెయిలబుల్ కేసులు : జిల్లా ఎస్.పి దామోదర్





**విజయనగరం, (రాజధాని వార్తలు):** సారా, అనధికార మద్యం రహిత జిల్లాగా విజయనగరం ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాం సుందర్ రెడ్డి తెలిపారు. అలాగే బెల్ట్ షాప్ లను కూడా గుర్తించి వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచిం చారు. మంగళవారం ఎక్సయిజ్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్.పితో కలసి అక్రమ మద్యం తయారీ, సరఫరాపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు గట్టి నిఘా ఉంచాలని, సరిహద్దు గ్రామాల్లో రైడ్స్ చేయాలని, తక్షణమే బెల్ట్ షాప్‌లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అక్రమ మద్యం పై ఉక్కుపాదం మోపాలని, పోలీస్ సహకారం తీసుకొని, ఎక్సయిజ్ అధికారులు ముందుకు వెళ్లాలని అన్నారు. జిల్లా ఎస్.పి ఏ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ నాటు సారా తయారీలో వినియోగించే నల్ల బెల్లం విక్రయించే వారిని వెంటనే అరెస్ట్ చేయాలని అన్నారు. నాటు సారాను తయారు చేసే వారెవరో తెలుసుకొని వారి పై నాన్ బెయిలబుల్ కేసు లు పెట్టాలని తెలిపారు. ఆబ్కారీ శాఖ అధికారులకు పోలీస్ శాఖ నుండి పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. ప్రభుత్వమే అక్రమ మద్యం, బెల్ట్ షాప్‌లు ఉండకూడదని చెప్పిన తర్వాత ఇక ఆలోచించేది లేదని, ఎవ్వరిపైనైనా కేసులు పెట్టేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అబ్కారీ శాఖ అధికారి శ్రీనాధుడు, డిప్యూటీ కమీషనర్ శ్రీనివాస్ చౌదరి, ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితునికి వైసిపి నేత కుంచే రమణారావు ఆర్థిక సాయం




**అమలాపురం, (రాజధాని వార్తలు):** ఉప్పలగుప్తం మండలం సరిపల్లికి చెందిన గెద్దం రాంబాబు కిడ్నీ సమస్యతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ వైసిపి నేత, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు కిడ్నీ బాధితుడు రాంబాబు వైద్యానికి ఆర్థిక సాయం అందించారు. మంగళవారం అమలాపురంలోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయం లో గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావు రూ.20 వేలు చెక్ ను రాంబాబు తల్లి వెంకటలక్ష్మికి అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావుకు రాంబాబు అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు నేలపూడి సుగంధ కుమార్,గెద్దం సుబ్బారావు,పరమట పండు,కాట్రు మధు, వైసిపి నాయకులు పందిరి సుబ్బరాజు, నేరేడుమిల్లి శ్రీను,గంటా లక్ష్మీ ప్రసాద్,గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు భారీ ఊరట

### - గతంలో నిత్యావసర సరుకుల మీద రేట్లు పెరగటం చూసాం...ఇప్పుడు రేట్లు తగ్గటం చూస్తున్నాం






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలో ఇందిరా భవన్‌లో జీఎస్టీ 2.0 అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షలతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు భారీ ఊరట లభించింది. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. 16వ తేదీ కర్నూల్‌లో జీఎస్టీ సంస్కరణల సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరవుతున్నారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. జీఎస్టీ 2.0 అవగాహన ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి, విస్తృతంగా చర్చ పెట్టాలి. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో నిత్యావసర సరుకులమీద రేట్లు భారీగా తగ్గాయి. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.

# "సూపర్ జీఎస్టీపై ఎమ్మెల్యే తనయుడు రంగనాగ్ అవగాహన



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మండలం మాధవపట్నం గ్రామంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు పెంకే వెంకటేష్ ఆధ్వర్యంలో "సూపర్ జీఎస్టీ 2.0" కార్యక్రమం మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చిన రాజప్ప తనయుడు నిమ్మకాయల రంగనాగ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నిమ్మకాయల రంగనాగ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మాధవపట్నం గ్రామ అభివృద్ధికి రూ.2.30 కోట్ల నిధులు ఎమ్మెల్యే చినరా జప్ప కేటాయించారని తెలిపారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా సాగుతున్నాయని చెప్పారు. అదేవిధంగా, కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీతో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గి పేదలకు, మధ్య తరగతి కుటుంబాలకు ఉపశమనం కలుగుతోందని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గుదల కారణంగా ప్రతి కుటుంబం ఆదాయం, ఖర్చుల్లో మార్పు ఈ నెల నుంచే స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. ఇళ్లకు అవసరమైన ఫ్రిజ్‌లు, ఏసీలు తదితర వస్తువులపై కూడా జీఎస్టీ భారీగా తగ్గించబడిందని ప్రజల్లో ఈ మార్పులపై అవగాహన కల్పించడానికే ఈ కార్యక్రమం చేపట్టామని నిమ్మకాయల రంగనాగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మునిరెడ్డి శ్రీరాములు, పెంకె వెంకటేష్, విత్తనాల వెంకటరమణ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాణాసంచా దుకాణదారులకు లైసెన్స్ తప్పనిసరి : సీఐ వేమారెడ్డి




**సంగం, (రాజధాని వార్తలు):** బాణాసంచా దుకాణదారులు లైసెన్సు తప్ప సరిగా కలిగి ఉండాలని సంగం సర్కిల్ ఇన్స్పెక్టర్ సిఐ వేమారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సంగం సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ వేమారెడ్డి మీడియా సమావేశం మంగళవారం నిర్వహించారు. సర్కిల్ పరిధిలో టపాకాయల దుకాణాలు ఏర్పాటు చేసుకునేవారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని సూచించారు. అనుమతులు లేకుండా టపాకాయలు విక్రయాలు జరిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టపాకాయల దుకాణాలలో నిర్వాహకులు ఫైర్ నియమ నిబంధనలు పాటించాలని అన్నారు. ప్రజలు టపాకాయల కాల్చే సమయంలో జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు ముందస్తుగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి వాహనదారుడు హెల్మెట్ తప్పకుండా ధరించాలని ఆయన తెలిపారు. వాహనం నడిపేటప్పుడు కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని వాహనం నడపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంగం ఎస్సై రాజేష్, చేజర్ల ఎస్సై తిరుమలరావు, ఏ ఎస్ పేట ఎస్సై సైదులు పాల్గొన్నారు.

# బండేపల్లి చెరువు ఆక్రమణల తొలగింపు




**మనుబోలు, (రాజధాని వార్తలు):** బండేపల్లి చెరువు ఆక్రమణల తొలగింపును అధికారులు మంగళవారం చేపట్టారు బండేపల్లి కాలువ కింద చెరువుల ఆక్రమణల తొలగింపును నీటి సంఘం అధ్యక్షులు కోదండరామిరెడ్డి ఆధ్వర్యంలో ఇరిగేషన్ అధికార వెంకటేశ్వర్లు రెవెన్యూ అధికారుల సమక్షంలో తొలగించారు. ఆక్రమణల తొలగించి ఫెన్సింగ్ వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం తో పాటు ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆదేశాల మేరకు రైతులకు సాగుకు నీటి పారుదల ఇబ్బందికరంగా ఉండడంతో అక్రమణలు తొలగించడం జరుగుతుందని ఇరిగేషన్ ఏఈ పేర్కొన్నారు బండేపల్లి అక్కంపేట తదితర గ్రామాల చెరువుల ఆక్రమణలను జేసీబీలతో తొలగిస్తున్నామని అన్నారు. రైతులు కూడా స్వచ్ఛందంగా తరలి వచ్చి ఆక్రమణ తొలగింపకు సహకరించాలని కోరారు బండేపల్లి కాలువ కింద ఉండే 14 చెరువుల్లో ఆక్రమణలు తొలగిస్తామని నీటి సంఘం అధ్యక్షులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఉడతా రవి ఎరగల రవి తదితరులు పాల్గొన్నారు.

# అన్నింటికంటే లైఫ్‌లో అదే ముఖ్యం



జయాపజయాలతో సంబంధం లేకుండా బాలీవుడ్‌లో వరుస సినిమాలతో ఫుల్ జోష్‌లో ఉన్న హీరో అక్షయ్ కుమార్. ఫ్యాన్స్ కు ఎప్పుడూ చేరువలో ఉండాలనే ఆలోచనతో ఆయన సంవత్సరానికి కనీసం రెండు సినిమాలైనా రిలీజయ్యేలా చూసుకుంటారు. అందులో భాగంగానే ఆయన లైనప్‌లో ఎప్పుడూ సినిమాలుంటూనే ఉంటాయి. వాటిలో కొన్ని సినిమాలు సక్సెస్ అయితే మరికొన్ని ఫ్లాపులుగా నిలుస్తాయి. అన్నింటికంటే మనశ్శాంతే ముఖ్యం సినిమా చేయడం వరకే మన చేతిలో ఉంటుంది, తర్వాత ఏదీ మన చేతుల్లో ఉండదని నమ్మే అక్షయ్ కుమార్ రీసెంట్ గా ఓ ప్రెస్ మీట్ లో ఆసక్తికర వ్యాఖ్యలు చేసి వార్తల్లో నిలిచారు. లైఫ్‌లో డబ్బు, సక్సెస్, ఫేమ్ వీటన్నింటినీ మించింది మనశ్శాంతి అని బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ పేర్కొన్నారు. మనిషికి డబ్బు అవసరమే కానీ, డబ్బు కంటే మనశ్శాంతి చాలా ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. లైఫ్‌లో తాను ఎన్ని సినిమాలు చేసినా ఎప్పుడూ ప్రశాంతంగా ఉండటానికే ట్రై చేస్తానని, ప్రశాంతంగా లేనప్పుడు ఎంత సక్సెస్ అయినా, ఎంత డబ్బున్నా వాటికి అర్థముండదని చెప్పారు. అదే కార్యక్రమంలో ఓ జర్నలిస్ట్ మీ కూతురుకు డబ్బుకు సంబంధించిన ప్రాముఖ్యతను నేర్పిస్తారా అని అడగ్గా, దానికి అక్షయ్ కుమార్ తనదైన శైలిలో ఆన్సరిచ్చారు. డబ్బు గురించి, దాని ప్రాముఖ్యత గురించి ఎవరూ నేర్పించే పన్లేదని, అయినా ఒకరు నేర్పితే ఏదీ రాదని, ఏ విషయాన్నైనా ఎవరికి వారే నేర్చుకోవాలని, తెలుసుకోవాలని ఆయన చెప్పారు. అందరూ పని చేసేది డబ్బు కోసమే కాబట్టి ఎవరూ దాని ప్రాముఖ్యతను ప్రత్యేకంగా చెప్పే అవసరం లేదని, అయితే డబ్బు ముఖ్యమైనదే అయినప్పటికీ దానికంటే మనశ్శాంతి ముఖ్యమైనదని, ఈ రెండింటిలో ఒకదాన్ని సెలెక్ట్ చేసుకోమంటే తాను మనశ్శాంతినే ఎంచుకుంటానని ఆయన చెప్పారు. ఇక అక్షయ్ కెరీర్ విషయానికొస్తే, ఆయన నటించిన భూత్ భంగ్లా సినిమా రిలీజ్ కు రెడీగా ఉంది. ప్రియదర్శన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ హార్రర్ కామెడీతో సక్సెస్ అందుకోవాలని చూస్తున్న అక్షయ్ కుమార్, తెలుగు బ్లాక్ బస్టర్ మూవీ సంక్రాంతికి వస్తున్నాం సినిమాను రీమేక్ చేయనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి.

# బన్నీ వాసు 'మిత్ర మండలి'.. ఎంత వసూలు చేయాలంటే?



టాలీవుడ్ యంగ్ క్యాస్టింగ్ ప్రియదర్శి, రాగ్ మయూర్, నిహారిక ఎన్ ఎం ప్రధాన పాత్రల్లో మిత్రమండలి మూవీ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. కామెడీ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న ఆ సినిమాలో ప్రసాద్ బెహరా, వెన్నెల కిషోర్, సత్య, వీటీవీ గణేష్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. విజయేందర్ ఎస్ దర్శకత్వం వహిస్తున్నారు ప్రముఖ నిర్మాత బన్నీ వాస్ స్థాపించిన బీవీ వర్క్స్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్, వైరా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లపై కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా విజయేందర్ రెడ్డి తీగల సినిమాను నిర్మిస్తున్నారు. సోమరాజు పెన్మెత్స సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. రాజీవ్ కుమార్ రామ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా బాధ్యతలు వహించారు. ఇప్పటికే అన్ని పనులు పూర్తి చేసుకున్న మిత్రమండలి మూవీ.. దీపావళి కానుకగా థియేటర్స్‌లో రిలీజ్ అవ్వనుంది. అక్టోబర్ 16వ తేదీన విడుదల కానుంది. అయితే ఆడియన్స్ లో సినిమాపై మంచి బజ్ ఉంది. మేకర్స్ రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్లు మిత్రమండలిపై అంచనాలను పెంచేశాయి. దీంతో మూవీ కోసం అంతా ఎదురుచూస్తున్నారు. అదే సమయంలో సినిమా బడ్జెట్ కోసం డిస్కస్ చేసుకుంటున్నారు. రెమ్యునరేషన్, ప్రమోషనల్ ఈవెంట్స్ తో మిత్రమండలి సినిమాకు దాదాపు 5 కోట్ల రూపాయల బడ్జెట్ అయినట్లు తెలుస్తోంది. ఆంధ్ర, నైజాం, రెస్టాఫ్ ఇండియా, ఓవర్సీస్ రైట్స్ కలిపి మిత్రమండలి మూవీకి రూ.5 కోట్ల రూపాయల బిజినెస్ జరిగినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. దీంతో సినిమా లాభాల్లోకి రావాలంటే వరల్డ్ వైడ్ గా రూ.10 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ రాబట్టాలి. ఇప్పటికే ఓటీటీ రైట్స్‌ను మేకర్స్ సాలిడ్ నెంబర్స్‌కు సేల్ చేసినట్లు తెలుస్తోంది. దీంతో మిత్రమండలి నిర్మాతలు సేఫ్ జోన్ లోనే ఉన్నారని అర్థమవుతోంది. సినిమాకు పాజిటివ్ టాక్ వస్తే బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురవడం పక్కా అనే చెప్పాలి. అయితే కంటెంట్ పై నమ్మకంతో మేకర్స్ ప్రీమియర్స్ వేస్తున్నారు. కాబట్టి మౌత్ టాక్ పాజిటివ్‌గా వస్తే.. సినిమాపై సానుకూల ప్రభావం చూపిస్తుంది. కామెడీకి మెచ్చి ప్రజలు నవ్వుకుంటే.. దీపావళి పండుగ కలిసి వస్తుంది. అప్పుడు చిన్న బడ్జెట్‌తో రూపొందిన మిత్ర మండలి పెద్ద విజయం సాధిస్తుంది. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు రాబడుతుంది. మరేం జరుగుతుందో వేచి చూడాలి.


# మినీ డ్రెస్‌లో రకుల్ అందాల షో



కెరటం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు 2011లో పరిచయం అయిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. మొదటి సినిమా పెద్దగా కమర్షియల్ సక్సెస్ అవ్వలేదు. అయినా కూడా రకుల్ ప్రీత్ సింగ్‌కు మంచి గుర్తింపు దక్కించుకుంది. తెలుగులో ఈమె వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ సినిమాతో హిట్‌ను సొంతం చేసుకుంది. ఆ సినిమా తర్వాత రకుల్ ప్రీత్ సింగ్ వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. దాదాపుగా పదేళ్ల పాటు టాలీవుడ్‌లో వరుస సినిమాలు చేసింది. టాలీవుడ్‌లో దాదాపు అందరు యంగ్ స్టార్ హీరోలతో రకుల్ ప్రీత్ సినిమాలు చేయడం ద్వారా స్టార్ హీరోయిన్‌గా నిలిచింది. తక్కువ సమయంలోనే ఎక్కువ సినిమాలు చేసింది. అయితే ఒక్కసారిగా ఎదిగిన రకుల్ ప్రీత్ సింగ్ అదే స్థాయిలో కిందకు పడిపోయింది. తెలుగులో ఈమె సినిమా వచ్చి చాలా కాలం అయింది. అయినా కూడా ప్రేక్షకుల్లో మాత్రం క్రేజ్ తగ్గలేదు. 2021లో కొండపొలం సినిమాలో నటించిన రకుల్ ప్రీత్ సింగ్ తెలుగులో మళ్లీ కనిపించలేదు. ఒకటి రెండు చిన్న చితకా ఆఫర్లు వచ్చినప్పటికీ అవి వర్కౌట్ కాలేదు. తెలుగులో ఈమె నటించకున్నా తమిళ్, హిందీ సినిమాల్లో నటిస్తోంది. తెలుగులో మాత్రం ఆఫర్ల కోసం ఈ అమ్మడు వెయిట్ చేస్తోంది. ఈ ఏడాది బాలీవుడ్‌లో నటించిన మేరీ హస్బెండ్‌కి బీవీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేదు. కానీ రకుల్ ప్రీత్ సింగ్ మాత్రం హిందీలో మరో ఆఫర్‌ను దక్కించుకుంది. గతంలో తాను నటించిన దే దే ప్యార్ దే సినిమాకు సీక్వెల్‌గా రూపొందుతున్న సినిమాలో నటించేందుకు ఎంపిక అయింది. ఇదే ఏడాదిలో ఆ సినిమా రాబోతుంది. షూటింగ్ ముగింపు దశకు చేరుకున్న ఈ సినిమా వచ్చే నెలలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇక రకుల్ ప్రీత్ సింగ్ సోషల్ మీడియాలో ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్‌లో రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. తాజాగా మరోసారి ఈ అమ్మడు అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. రకుల్ ప్రీత్ సింగ్ ఎప్పటిలాగే ఈసారి కూడా స్కిన్ షో చేయడం ద్వారా చూపు తిప్పనివ్వడం లేదు. పొట్టి నిక్కర్, మినీ డ్రెస్ ను ధరించిన ఈ అమ్మడు అందంకు నిలువెత్తు నిదర్శణం అన్నట్లుగా కనిపిస్తుంది అంటూ అభిమానులు తెగ కామెంట్స్ చేస్తున్నారు. ఇంత అందంగా ఉన్న రకుల్ ప్రీత్ సింగ్‌ను అప్పుడే తెలుగు ప్రేక్షకులు ఎందుకు దూరం పెట్టారో అర్థం కావడం లేదు అంటూ చాలా మంది అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముందు ముందు అయినా తెలుగులో ఈమె రీ ఎంట్రీ ఇచ్చి మంచి విజయాలను సొంతం చేసుకోవాలని అభిమానులు బలంగా కోరుకుంటున్నారు. రకుల్ ప్రీత్ సింగ్ పంజాబీలోని సిక్కు కుటుంబంలో జన్మించింది. ఆమె తండ్రి భారత సైన్యంలో కీలక పదవిలో కొనసాగారు.

తమ్ముడు అమన్ ప్రీత్ సింగ్ కూడా నటుడు అనే విషయం తెల్సిందే. పాఠశాల విద్యను ధౌలా కువాన్‌లోని ఆర్మీ స్కూల్‌లో పూర్తి చేసిన ఈమె ఆ తర్వాత ఢిల్లీలో తన ఉన్నత చదువును పూర్తి చేసింది. మోడల్‌గా కెరీర్‌ను ప్రారంభించిన రకుల్ కన్నడ చిత్రం గిల్లితో నటిగా ఎంట్రీ ఇచ్చింది. తెలుగులో ఈమెకు మంచి విజయాలు దక్కాయి. ఈమె ఏకంగా నాలుగు సార్లు సౌత్ ఫిల్మ్ ఫేం అవార్డ్‌ల్లో నామినేషన్స్ దక్కించుకుంది. కేవలం నటిగానే కాకుండా చాలా కంపెనీలకు ఈమె బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించింది. ఇటీవలే ఈమె జాకీ భగ్నానిని వివాహం చేసుకోవడం ద్వారా కొత్త జీవితాన్ని మొదలు పెట్టింది. పెళ్లి తర్వాత కూడా సినిమాల్లో బిజీగా ఉండాలని ప్రయత్నాలు చేస్తోంది.

# సుధీర్ బాబు 'జటాధర'.. సరైన పార్టీ సాంగ్ వచ్చేసింది!



టాలీవుడ్ నవ దళపతి సుధీర్ బాబు ఇప్పుడు జటాధర మూవీతో మరికొద్ది రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఇప్పటి వరకు కెరీర్‌లో వైవిధ్యమైన కంటెంట్‌తో అనేక సినిమాలు చేసి తన నటనతో మెప్పించారు. ఇప్పుడు డివోషనల్ బ్యాక్ డ్రాప్‌తో రూపొందుతున్న జటాధరతో నవంబర్ 7వ తేదీన వరల్డ్ వైడ్‌గా సందడి చేయనున్నారు సుధీర్ బాబు. అయితే జటాధర మూవీపై ఇప్పటికే ఆడియన్స్‌లో మంచి అంచనాలు నెలకొన్నాయి. మేకర్స్ రిలీజ్ చేసిన కంటెంట్.. సూపర్ రెస్పాన్స్ అందుకుంటోంది. ఇప్పటి వరకు వచ్చి అప్డేట్స్ అందరినీ ఆకట్టుకోగా..రిలీజ్ డేట్ దగ్గర పడుతుండడంతో మేకర్స్ ప్రమోషన్స్‌లో స్పీడ్ పెంచారు. సినిమా నుంచి వరుస అప్డేట్స్‌ను విడుదల చేస్తున్నారు. మ్యూజికల్ జర్నీలో భాగంగా రెండు సాంగ్స్ రిలీజ్ చెయ్యగా.. రీసెంట్‌గా మూడో సాంగ్ అప్డేట్ ఇచ్చిన సంగతి తెలిసిందే. వేడిని పెంచండి.. ట్రెండ్ సెట్ చెయ్యి పిల్లోడాతో ఉత్సాహంగా ఉండటానికి సిద్ధంగా ఉండమని చెప్పారు. పార్టీ సాంగ్ పేరుతో మూడో సింగిల్ ప్రోమో విడుదల చేయగా.. మ్యూజిక్ లవర్స్ తోపాటు ఆడియన్స్ నుంచి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ఫుల్ లిరికల్ సాంగ్‌ను తీసుకొచ్చారు. "పార్టీ సాంగ్ ఆఫ్ ది ఇయర్ కోసం ట్రెండ్ సెట్ చేశాం. ట్రెండ్ సెట్ చేయ్ పిల్లోడా ఇప్పుడు అందుబాటులో ఉంది" అని తెలిపారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ సెట్ చేయ్ పిల్లోడా సాంగ్ వైరల్‌గా మారింది. ఫుల్ జోష్‌లో ఉన్న సాంగ్.. అందరినీ ఆకట్టుకుని నెట్టింట దూసుకుపోతోంది. బ్యాచిలర్‌గా ఎన్నాళ్లింకా.. కిస్ కాచే పట్టరా.. చాలు ఇంకా సింగిల్ లైఫ్.. మింగిలౌదాం పదరా... అంటూ సాగుతున్న పాటలో ముద్దుగుమ్మ శ్రేయ శర్మ తన లుక్స్‌తో అదరగొట్టారు. హుషారుగా ఉన్న మ్యూజిక్‌కు హీట్ పుట్టించే రేంజ్‌లో స్టెప్పులతో మైమరపించారు. సుధీర్ బాబు.. బ్లాక్ కలర్ అవుట్ ఫిట్స్‌లో అదిరిపోయారు. తన స్వాగ్ అండ్ స్టెప్పులతో అలరించారు. ట్రెండ్ సెట్ చేయరా పిల్లోడా సాంగ్ కు గాను శ్రీ మణి అందించిన లిరిక్స్‌ను రాయీస్ & జైన్ - సామ్ కంపోజ్ చేశారు. సింగర్స్ స్ఫూర్తి జితేందర్, రాజీవ్ రాజ్ తమ గాత్రంలో ప్రాణం పోశారు.

ఓవరాల్‌గా సాంగ్ అయితే సిల్వర్ స్క్రీన్‌పై అదిరి పోయేలా ఉండనుందని అర్థమవుతోంది. మరి హిందీ, తెలుగు భాషల్లో మరికొద్ది రోజుల్లో రిలీజ్ కానున్న జటాధరలో మూడో సింగిల్ ఎలా ఉంటుందో వేచి చూడాలి.

# జీవన ఎరువులపై రైతులకు అవగాహన





**మనుబోలు, (రాజధాని వార్తలు):** కోవూరు మండలం పాటూరు గ్రామంలో రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు సమన్వయ కర్త డా. జి.లలిత శివ జ్యోతి అధ్వర్యంలో జీవన ఎరువులపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, తిరుపతి, సహాయ పరిశోధన సంచాలకులు డా.వి.సుమతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డా.వి.సుమతి మాట్లాడుతూ రైతులు పంటలు లేని సమయంలో తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడుకుంటే అధిక దిగుబడులు సాధించి ఖర్చులు తగ్గించుకోవచ్చని తెలియజేశారు. సేంద్రియ ఎరువులు వాడనందున మన పొలంలోని నేల జీవం కోల్పోయి క్రమేణా పంట ఉత్పాదక శక్తి క్షీణిస్తుందని, క్రమేపీ రసాయనిక ఎరువుల మోతాదు పెంచవలసి వస్తుందని. కాలక్రమేణా, సూక్ష్మపోషకాల లోపాలు అధికమవుతాయని. దీనితో దిగుబడి తగ్గి ఖర్చు అధికమవుతుందని చెప్పారు. నెల్లూరు లోని జీవ నియంత్రణ ప్రయోగశాలలో మరియు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, తిరుపతిలో లభించే జీవన ఎరువులు వాడుకొని రసాయన ఎరువుల మోతాదు 25 శాతం వరకు తగ్గించుకోవాలని వివరించారు. సమగ్ర పోషక యాజమాన్యంలో భాగంగా సూక్ష్మ పోషకాల ప్రాముఖ్యతను వివరిస్తూ రసాయన ఎరువుల వాడకం వల్ల జరిగే అనర్థాలను కోవూరు మండల సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి. జి. అనిత వివరించారు. అధిక మోతాదులో రసాయన ఎరువులను కుమ్మరించటం వల్ల భూభౌతిక స్థితి దెబ్బతిని నేల సారం క్షీణిస్తుందని. భూమిలో రసాయన ఎరువులు ముఖ్యంగా భాస్వరం నిల్వలు పెరిగిపోయి మొక్కల్లో సూక్ష్మ పోషక లోపాలు కనిపిస్తున్నాయని చెప్పారు. కాంప్లెక్స్ ఎరువుల్లోని భాస్వరం మొక్కలకు 20 శాతం అందితే మిగిలిన 80 శాతం భూమిలో పేరుకుపోతుందని. ఈ భాస్వరం నిల్వలను ఇలాగే వదిలేస్తే పంటల మనుగడ ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందని. ఈ నిల్వలను జీవన ఎరువుల ద్వారా కరిగించి పైర్లకు అందేలా చేయవచ్చని. ఈ నిల్వలను పంటలకు ఉపయోగించుకోగలిగితే రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గడంతోపాటు నేల మళ్లీ అధిక భాస్వరం లేకుండా ఆరోగ్యవంతంగా మారుతుందని. నేలలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించేందుకు జీవన ఎరువులు ఉపయోగడపడతాయని. ఈ జీవన ఎరువుల్లో పీఎస్‌బీ అనే సూక్ష్మజీవులు ఉంటాయని. ఈ జీవన ఎరువులను వాడడంతో భూమిలోని భాస్వరం కరిగి పంటలకు అందుతుందని. దీంతో జీవన ఎరువులు వాడడం ద్వారా 25 శాతం కాంప్లెక్స్ ఎరువుల వినియోగాన్ని తగ్గించవచ్చని, ఆ మేరకు రైతుకు పెట్టుబడి ఖర్చులు కూడా తగ్గుతాయని. ఎకరానికి 500 మీ.లి. ద్రవరూప జీవన ఎరువును (పీఎస్‌బీ) 100 కిలోల పశువుల ఎరువు, మట్టిలేక ఇసుకలో కలిపి ఆ మిశ్రమాన్ని ఆఖరు దుక్కిలో వెదజల్లాల్సి ఉంటుందని. జీవన ఎరువుల వినియోగం ద్వారా కాంప్లెక్స్ వినియోగం తగ్గించి పెట్టుబడులు ఆదా చేసుకోని దిగుబడులు 10 నుంచి 20 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని తెలియజేశారు. ఈ కార్యమంలో కోవూరు మండల వ్యవసాయాధికారి టి. రజనీ, కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు, శాస్త్రవేత్తలు డా. కె. కిరణ్ కుమార్ రెడ్డి, డా. డి. విజయ్ కుమార్ నాయక్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మన గుడిని బడిని పరిరక్షించుకుందాం : ఏఎంసి డైరెక్టర్ బోలా శీను



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** అయోధ్య, కాశీ, కాళహస్తి, తిరుమల, తిరుపతి, కాణిపాకం, శ్రీశైలం, చిలుకూరి బాలాజీ, యాదగిరి గుట్ట, తిరుచానూరు, తిరువనంతపురం.వగైరా వంటి పెద్ద/చిన్న దేవస్థానాలలో సొమ్ము ఏమైన పక్క దారిలో పోతుందా, వసతులు అన్ని బాగున్నాయా, సమస్యలు ఏమైనా ఉన్నాయా, అడవులను, చెట్లను, జంతువులను, పక్షులను పరిరక్షిస్తున్నారా అని అనుక్షణం హిందూ సంఘాల వారు, బీజేపీ వారు, ఇతరత్రా పార్టీల వారు, న్యూస్ ఛానల్ వారు ఎప్పుడిక్క అప్పుడు గమనిస్తూ ఉండాలి అని సర్వేపల్లి నియో జకవర్గ ఏఎంసీ డైరెక్టర్ బోల శీను పేర్కొన్నారు. రెగ్యులర్గా న్యూస్ ట్రోల్ అయ్యేలా చూసుకోందాం సదా భారత్ మాత సేవలో.. మీ బోలా శీను ఏ ఎం సి డైరెక్టర్ సర్వేపల్లి నియోజకవర్గం.

# కలాం స్ఫూర్తితో ఎదగండి

## - కలాం పురస్కార గ్రహీత గండికోట సుధీర్ కుమార్

**బుచ్చిరెడ్డిపాలెం, (రాజధాని వార్తలు):** విద్యార్థులంతా కలాం స్ఫూర్తితో ఎదగాలని గ్రంథాలయాధికారి అల్లాడి నరసింహా రావు, కలాం పురస్కార గ్రహీత గండికోట సుధీర్ కుమార్ పేర్కొన్నారు. బుచ్చిరెడ్డిపాలెం శాఖ గ్రంథాలయంలో మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించి భారతదేశ రాష్ట్రపతి పదవిని చేపట్టడం గర్వకారణమన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాలలో భారత దేశాన్ని దుర్భేద్యమైన శక్తిగా మలిచారని తెలిపారు. పరిపూర్ణ వ్యక్తిత్వం, నిరాడం బరత, నాయకత్వ లక్షణాలు కలాంను అత్యంత స్థాయిలో నిలబెట్టాయని, విద్యార్థులంతా ఆయన




స్ఫూర్తితో చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి






**కరీంనగర్, (రాజధాని వార్తలు):** యువత, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల నిర్మూలనకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్, ఎక్సైజ్ శాఖ, శిశు సంక్షేమ శాఖ, వైద్య, తదితర శాఖల అధికారులతో జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. మత్తు పదార్థాల వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై పాఠశాలలు, కళాశాలల్లో, బహిరంగ ప్రదేశాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్, ఎక్సైజ్, విద్యాధికారులు కలిసి రోడ్ల పక్కన పాఠశాలలు, పాన్ షాపుల్లో తనిఖీలు చేయాలని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రవర్తనను నిత్యం గమనించాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు సూచించారు. అవగాహన కార్యక్రమాల్లో విద్యార్థులను భాగస్వాములను చేస్తూ మత్తు పదార్థాలతో కలిగే దుష్పరిణామాలపై ఉపన్యాసం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించాలని పేర్కొన్నారు.

కరీంనగర్ సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ.. మత్తు పదార్థాల నిర్మూలనకు నిత్యం గస్తీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు హాస్టళ్ళు, ఆర్టీసీ కార్గో, ప్రైవేట్ పార్సిల్ సంస్థలతోపాటు ఆన్లైన్ సంస్థలకు సంబంధించి గోదాములను తనిఖీ చేస్తున్నట్లు వివరించారు. డ్రగ్ డిడక్షన్ కిట్లు అందుబా టులో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల కేసులను వివరించారు. మాదక ద్రవ్యాలు విని యోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం నశా ముక్త్ భారత్ అభియాన్ క్యూ ఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమేష్ బాబు, డీడబ్ల్యుఓ సరస్వతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పరిష్కారం నోచుకోని ప్రజా సమస్యలను పరిష్కరించండి : ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ



**సూళ్లూరుపేట, (రాజధాని వార్తలు):** నియోజకవర్గంలోని పలు మండలాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు, అభివృద్ధికి అవసరమైన స్థలాలను కేటాయించాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల. విజయశ్రీ తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ను కోరారు. మంగళవారం ఆమె అటు అభివృద్ధి పనుల కోసం జిల్లా పాలనాధికారిని, ఇటు నియోజకవర్గంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం చేపట్టాల్సిన చర్యలపై వారిరువురితో మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. ప్రధానంగా దొరవారిసత్రం మండల పరిధిలోని బురద మడుగు గ్రామ ప్రజలు వరదల సమయంలో ఎదుర్కొంటున్న సమస్యను వివరించారు. వరద పోటు ఆ గ్రామాన్ని చుట్టుముట్టి ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలియజేశారు. నీటి ప్రవాహాన్ని అడ్డుకొనే చెరువు కట్టను కొందరు స్వార్థపరులు కట్టను తొలగించి పొలాలుగా మార్చేశారని, దాని పునర్నిర్మాణానికి పలు పర్యాయాలు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను ఆదేశించిన దానిని తిరిగి ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యంగా ఉన్నారని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అధిక వర్షాలు రాకముందే గతంలో ఉన్న చెరువు కట్టను యధా విధంగా నిర్మించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా నాయుడుపేట పట్టణం ముస్లిం సోదరుల ప్రార్థనల అవసరం కు ఈద్గా స్థలం కేటాయించాలని, ఇండోర్ స్టేడియం నిర్మాణానికి అవసరమైన భూమిని శాప్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కు బదిలీ చేయాలని చర్చించారు. తెలుగుదేశం పార్టీ కార్యకలాపాల కోసం తగిన స్థలాన్ని మంజూరు చేయాలన్నారు. ప్రధాన రైతుల అంశంగా నియోజకవర్గంలో అన్నదాతలు వ్యవసాయ సాగుకు అవసరమైన మేర అందుబాటులో యూరియా నిల్వలు సరఫరాకు వ్యవసాయ శాఖ తగు చర్యలు చేపట్టేలా చూడాలని పేర్కొన్నారు. నియోజకవర్గస్థాయిలో అభివృద్ధి పనులకు అన్ని శాఖల పరంగా సహకారం అందించేలా సమన్వయంతో ముందుకు వెళ్లేందుకు సహాయ సహకారాలు ఉండాలని కలెక్టర్‌తో ముఖాముఖిగా చర్చించారు. జిల్లా ఎస్పీ సుబ్బరాయుడుని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించారు. శాంతి భద్రతల పరిరక్షణ, మత్తు పదార్థాల నుండి విముక్తి, ప్రమాదాల నియంత్రణపై తగు చర్యలు చేపట్టాలని నియోజకవర్గంలో శాంతిభద్రతలు గాడి తప్పకుండా చూడాలని కోరడం జరిగింది.

# నకిలీ మద్యం ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదు : ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



**వెంకటగిరి, (రాజధాని వార్తలు):** టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే కురు గొండ్ల రామకృష్ణ ప్రెస్ మీట్.. ఆయన మీతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు వైద్యం, విద్య సదుపాయాలు అందరికీ నాణ్యమైన వైద్యం అందిస్తున్నాము అని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంది గుండె నొప్పి ఉచితంగా మందును సుమారు 40000 ఖరీదైన ఇంజక్షన్ అందుబాటులో ఉంచామన్నారు. రాష్ట్రంలో నకిలీ మద్యం కు ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదు మీ అంశంపై ప్రభుత్వం సిట్ దర్యాప్తు కొనసాగుతుంది. గత వైసీపీ ప్రభుత్వంలో కల్తీ మద్యం రకరకాల బ్రాండ్లతో ప్రజల ప్రాణాలు తీసింది అని ఆరోపించారు. ఈ ప్రభుత్వంలో మందు బాంబులకు నాణ్యమైన బ్రాండెడ్ మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ విశ్వనాథం. టీడీపీ పట్టణ అధ్యక్షుడు అవ్వారు సత్యనారాయణ, ఆనంద్, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్పీడ్ గన్‌తో అతి వేగంగా నడిపే వాహనాలకు ఫైన్ : సిఐ వేమారెడ్డి

**సంగం, (రాజధాని వార్తలు):** స్పీడ్ గన్‌ను ఉపయోగించి రోడ్డుపై అతివేగంగా నడిపే వాహనాలకు సంఘం సర్కిల్ సిఐ వేమారెడ్డి ఫైన్‌లు విధించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సంగం నేషనల్ హైవే 67 పై ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తలు భాగంగా అలాగే వాహనాలు వేగ నియంత్రణ కొరకై నెల్లూరు ఎస్పీ ఉత్తర్వులు మేరకు సంగం సిఐ వేమారెడ్డి, స్పీడ్ గన్ను వినియోగించి రోడ్డుపై అతివేగంగా నడిపే వాహనాలపై ఫైన్లు విధించారు. వాహనదారులు గమనించాలని ఆయన కోరారు. ఈ హైవేపై 80 మాత్రమే వేగంగా నిర్ణయించబడింది. కావున వాహన దారులు గమనించి నిర్ణీత ప్రదేశాలలో సూచిక బోర్డులను గమనించి 30, 60, 80 గా ఉన్నటువంటి స్పీడ్ బోర్డులను గమనించుతూ తమ వాహనాలను జాగ్రత్తగా హైవేపై ప్రయాణి స్తారని ప్రజలను కోరుకుంటున్నాము. ఈ విధంగా రోడ్డుపై ప్రమాదాలు జరగకుండా అవగాహన కార్యక్రమాలు హెల్మెట్ అవేర్నెస్ ర్యాలీలు, అలాగే నూతన టెక్నాలజీ అయినటువంటి స్పీడ్ గన్ ఉపయోగిస్తామని ప్రజలకు తెలియచేస్తున్నాము అని తెలిపారు. కావున ప్రజలు గమనించి తమ వాహనాన్ని తగిన వేగ నియంత్రణతో తమ



గమ్యస్థానాలని జాగ్రత్తగా చేరుకోవాలని ఆయన తెలిపారు. ఆయన వెంట ఎస్సై రాజేష్ ఉన్నారు.

# ఆ ఎమ్మెల్యేను సస్పెండ్ చేయాలి : జనసేన పిఠసి గూడూరు వెంకటేశ్వర్లు డిమాండ్



**వెంకటగిరి, (రాజధాని వార్తలు):** జనసేన పార్టీ కార్యాలయంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా కార్యదర్శి జనసేన పిఓసి గూడూరు వెంకటేశ్వర్లు ప్రెస్ మీట్ నిర్వహించారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల్లో ముందు టిడిపితో కలిసి విజయం కోసం రాష్ట్రమంతా జనసేన నాయకులు పనిచేశారని అన్నారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జనసేన నాయకులపై కక్ష సాధింపు చర్యలు, అక్రమ కేసులు బనాయించి అధికార పార్టీ ఎమ్మెల్యేలు భయాందోళన గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.శ్రీకాళహస్తి జనసేన నాయకురాలు వీర మహిళ వినుతను అక్రమ హత్య కేసు చలో ఇరికిం చారు ఆమెని మానసికంగా వేధించిన బ్లాక్ మెయిల్‌కు పాల్ప డుతూ టిడిపి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ గతంలో ఎన్నికల సమయంలో జనసేన వాహనం, నన్ను నా కార్యకర్తలను గెలుపు కోసం ఉపయోగించుకొని గెలిచిన తర్వాత కొందరు వ్యక్తులు మాటలు విని నాపై తప్పుడు కేసులు, ఎస్సీ ఎస్సీ అట్రాసిటీ కేసులు, షోకాస్ నోటీసులు అందించారని ఆవేదనతో వ్యక్తపరిచారు. వెంకటగిరి నియోజకవర్గంలో రోడ్లు దుస్థితి అధ్వానంగా ఉన్నాయని గత ఎన్నికల ముందు వైసీపీ ప్రభుత్వంలో రాస్తారోకోలు ధర్నాలు నిర్వహించారు. టిడిపి ప్రభుత్వం 15 నెలలు గడుస్తున్న నేటికీ రోడ్లు పరిస్థితి చాలా అధ్వానంగా ఉన్నాయని ధ్వజం ఎత్తారు. వెంకటగిరి నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని ఎమ్మెల్యేపై హాట్ కామెంట్ చేశారు.

# ఉపాధి పనులను పరిశీలించిన కేంద్ర బృందం

## - క్షేత్రస్థాయి పనులను, పింఛన్ పంపిణీని పరిశీలించిన కేంద్ర గ్రామీణాభివృద్ధి సంస్థ బృందం






**అల్లవరం, (రాజధాని వార్తలు):** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులను కేంద్ర గ్రామీణాభివృద్ధి సంస్థ కేంద్ర బృందం ప్రతినిధులు మంగళవారం పరిశీలించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం బోడసకుర్రులో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులను బృందం సభ్యులు ఉమేష్ కుమార్, మయూరి వర్మలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉపాధి హామీ కూలీల వేతనం తదితర అంశాలను బృందం పరిశీలించి కూలీలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పింఛన్ పనితీరును పరిశీలించి పింఛన్ సక్రమంగా అందుతున్నాయా లేదా అంటూ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా వైనతేయ గోదావరి ఏటిగట్టు పనులను బృందం పరిశీలించారు. క్షేత్రస్థాయిలో జరిగిన పనుల నాణ్యత పనితీరును బృందం పరిశీలించి నమోదు చేశారు. గ్రామంలో నిర్వహిస్తున్న కొబ్బరి పీచు పరిశ్రమను పరిశీలించి పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రొక్కాల విజయ లక్ష్మి, ఎంపీడీవో గౌరీ కుమారి, ఈపిడి రాంబాబు, ఏపీఓ రాజమణి, అడపా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బౌద్ధం ద్వారా ఆధ్యాత్మిక ప్రేరణ కలిగించిన గౌతమ్ బుద్ధుడు





**అమలాపురం, (రాజధాని వార్తలు):** బౌద్ధం ద్వారా గౌతమ బుద్ధుడు ఆధ్యాత్మిక ప్రేరణ కలిగించి మానవులంతా సమానమేనని జీవ హింస చేయరాదని అప్పుడే మానవాళి సంతోషంతో ఉంటుందని బోధించిన గొప్ప జ్ఞాని అని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం త్రిరత్న బుద్ధ విహార్ ప్రాంగణంలో బౌద్ధ ధమ్ సీకార మహోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. గౌతమ బుద్ధిని విగ్రహం వద్ద పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. బుద్ధ విహార్ వ్యవస్థాపకులు మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ 1956 అక్టోబర్ 14న ఐదు లక్షల మందితో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బౌద్ధ మతాన్ని స్వీకరించారన్నారు. బౌద్ధం ద్వారా ఆధ్యాత్మిక ప్రేరణ కలిగించిన గౌతమ్ బుద్ధుని బోధనలే మానవాళి సుఖ సంతోషాలకు మూలమన్నారు.

ప్రముఖ రచయిత పిల్లి రాంబాబు రచించిన రివల్యూషనరీ బుద్ధ పుస్తకాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి టీఎస్ఆర్ కే ప్రసాద్,బుద్ధ విహార్ చైర్మన్ నాగబత్తుల ప్రసాదరావు, జనరల్ సెక్రెటరీ డిబి లోక్, సభ్యులు కాశి వెంకట్రావు, కాశి రాంబోది, ములపర్తి సత్యనారాయణ, పి చిట్టిబాబు, డి నాగేశ్వరరావు, ధోనిపాటి నాగేశ్వరరావు, కోడూరి రామ్మూర్తి, మానేపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


# ఆత్మనిర్భర భారత కార్యశాల

## - ముఖ్య అతిథి జిల్లా ఉపాధ్యక్షులు కాసా శ్రీనివాసులు



**బుచ్చిరెడ్డిపాలెం, (రాజధాని వార్తలు):** కోవూరు నియోజకవర్గ, విడవలూరు మండలం, ఊటుకూరు గ్రామంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో విడవలూరు మండల అధ్యక్షులు కొమ్మిరెడ్డి కోటారెడ్డి ఆధ్వర్యంలో ఆత్మ నిర్భర భారత్ మండల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విడవలూరు మండల ఇన్చార్జి పగడాల మురళీకృష్ణ, ఇన్చ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కరణం సుభాషిని, జిల్లా ఉపాధ్యక్షులు కాసా శ్రీనివాసులు, జిల్లా నాయకులు దాసరి ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు కనుపర్తి నాగేంద్ర పాల్గొన్నారు. సెప్టెంబర్ 25 వ తేదీ శ్రీపండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి నుండి డిసెంబర్ 25వ తేదీ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహార్ వాజ్పేయి జయంతి వరకు ఆత్మనిర్భర పేరుతో స్వదేశీ వస్తువులు వినియోగించండి, విదేశీ వస్తువును బహిష్కరించండి అని ప్రజల్లో అవగాహన చేయాలని నిర్ణయించారు. స్వదేశీ వస్తువులను వినియోగించి, విదేశీ వస్తువులను బహిష్కరిస్తామని ఆత్మనిర్భర్ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మనిర్భర భారత కార్యశాల : జిల్లా ఉపాధ్యక్షులు కాసా శ్రీనివాసులు



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కొడవలూరు మండలం, గండవరం గ్రామంలోని ఆర్యవైశ్య సత్రంలో కొడవలూరు మండల ఉపాధ్యక్షులు ఈపూరు దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మ నిర్భర భారత్ మండల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు కాసా శ్రీనివాసులు, ఆత్మనిర్భర భారత్ జిల్లా కో కన్వీనర్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కరణం సుభాషిని, కోవూరు నియోజకవర్గం కన్వీనర్ ఇండ్ల వెంకట రాఘవేంద్రరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మురళీకృష్ణ పాల్గొన్నారు. సెప్టెంబర్ 25వ తేదీ శ్రీపండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి నుండి డిసెంబర్ 25వ తేదీ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహార్ వాజ్పేయి జయంతి వరకు ఆత్మనిర్భర పేరుతో స్వదేశీ వస్తువులు వినియోగించండి, విదేశీ వస్తువును బహిష్కరించండి అని ప్రజల్లో అవగాహన చేయాలని నిర్ణయించారు. స్వదేశీ వస్తువులను వినియోగించి, విదేశీ వస్తువులను బహిష్కరిస్తామని ఆత్మనిర్భర్ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దద్దోల మాల్యాద్రి, మండల ప్రధాన కార్యదర్శి ఎం శివకుమార్, రాధాకృష్ణయ్య, సుంకర వెంకటేశ్వర్లు, అన్నం భవానమ్మ, ఎస్.కె కరిముల్లా నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వి.ఎస్.యూలో పర్యాటక రంగంకు సంబంధించిన పుస్తక ఆవిష్కరణ





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వి.ఎస్.యూ) పరిపాలన భవనంలో "Tourism: Innovative Pathways to Sustainable Livelihoods - Diversifying Rural Occupations" అనే పుస్తకాన్ని విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యాటక రంగం గ్రామీణ సమాజాల ఆర్థిక స్థిరత్వానికి కొత్త మార్గాలను సృష్టిస్తుందని తెలిపారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో పర్యాటక రంగం కీలకమైందని, యువత ఈ రంగంలో సృజనాత్మక ఆలోచనలతో ముందుకు రావాలని సూచించారు. "గ్రామీణ ప్రాంతాల్లో పర్యాటకం అభివృద్ధి చెందితే స్థానిక వృత్తులు, కళలు, సాంప్రదాయ ఆచారాలు పునరుజ్జీవించబడతాయి. ఈ పుస్తకం గ్రామీణ పర్యాటకాన్ని సుస్థిర జీవనోపాధితో అనుసంధానించే విలువైన మార్గదర్శకంగా నిలుస్తుంది," అని ఆచార్య అల్లం శ్రీనివాసరావు అన్నారు. పుస్తక రచయిత డా. మైల. త్యాగరాజు మాట్లాడుతూ "గ్రామీణ సమాజాల్లో ఉపాధి వైవిధ్యానికి పర్యాటకం ఎలా దోహదపడగలదో ఈ గ్రంథంలో విశ్లేషించాం. సుస్థిర పర్యాటక పద్ధతులు భారతదేశం వంటి దేశాలకు అత్యంత అవసరం," అని వివరించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా.కె.సునీత, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ, పర్యాటక విభాగాధిపతి డా.పి.సుజాత, ఆచార్య కె.వి.ఎస్.యన్. జవహర్‌బాబు, డా.కోట నీలా మణికంఠ, ఎం.విక్రమ్ కుమార్ తదితర అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని పర్యాటక విభాగం ఆచార్యులు మరియు అధ్యాపకులు సమన్వయం చేశారు. పుస్తక ఆవిష్కరణ అనంతరం వి.సి.ఆచార్య అల్లం శ్రీనివాసరావు రచయితను అభినందించి, "ఇలాంటి పరిశోధనా గ్రంథాలు విద్యా వాతావరణాన్ని సమృద్ధిగా చేస్తాయి. విద్యార్థులు పరిశోధనతో పాటు సామాజిక ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని కొత్త ఆలోచనలు తీసుకు రావాలి," అని ప్రోత్సహించారు.

# డ్వాక్రా మహిళల పొదుపు సొమ్ము మాయం... నిందితురాలు పరారీ

## - బ్యాంకు, అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థుల డిమాండ్







**కరప, (రాజధాని వార్తలు):** కాకినాడ జిల్లా కరప మండలం కూరడ గ్రామంలో డ్వాక్రా సంఘాల నిధుల దుర్వినియోగం పెద్ద ఎత్తున వెలుగులోకి వచ్చింది. గ్రామంలోని మహిళల పొదుపు సొమ్ములో సుమారు కోటిన్నర రూపాయలు మాయ మయ్యాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ స్కాంలో ప్రధాన నిందితురాలిగా భావిస్తున్న వేళంగి ఎస్బీఐ బ్యాంకు, కూరడ (బీసీ) కరస్పాండెంట్ చిన్నం అప్పారావు కుమార్తె ప్రియభారతి, రాత్రికి రాత్రే కుటుంబ సమేతంగా గ్రామం విడిచి పారిపోయిన ఘటనతో కూరడ గ్రామంలో కలకలం చెలరేగింది. గ్రామస్థుల వివరాల ప్రకారం కూరడలోని 106 డ్వాక్రా సంఘాల్లో దాదాపు 85 సంఘాలు గత రెండేళ్లుగా ప్రియభారతి ద్వారా నెలవారీ వాయిదాలు చెల్లిస్తున్నాయి. మొదట్లో రసీదులు ఇస్తూ విశ్వాసం సంపాదించిన ఆమె, ఇటీవల కాలంలో మాత్రం "ఆడిట్ జరుగుతోంది" అంటూ ఖాతా పుస్తకాలు ఇవ్వకుండా తప్పించుకుపోతూ వచ్చిందని మహిళలు తెలిపారు. తాజాగా కొన్ని మహిళా సంఘాలు అనుమానంతో తమ బ్యాంకు ఖాతాలను పరిశీలించగా, భారీ అవకతవకలు బయటపడ్డాయి. ఆ విషయంపై ఆమెను నిలదీయగా, ఆ రాత్రే కుటుంబంతో కలిసి అచూకీ లేకుండా పరారైంది. మా కష్టార్జిత పొదుపు సొమ్ము ఇలా మాయమవడం వల్ల మేము తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని బాధిత మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై బాధితులు ఇప్పటికే ఏపీఓ, పీడీ అధికారులకు, అలాగే గత నెల 27న జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ సెల్ ద్వారా కూడా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. తాజా పరిణామాల నేపథ్యంలో గ్రామ ప్రజలు, డ్వాక్రా సంఘాల సభ్యులు కరప పోలీస్‌స్టే షన్‌లో, ఎంపీడీవో సలాది శ్రీనివాసరావుకు దీనికి సంబంధించిన బ్యాంకు ఉద్యోగులపై చర్యలు తీసుకో వాలని ఫిర్యాదు చేశారు. అలాగే బ్యాంకు ఎదుట ధర్నాకు అనుమతి ఇవ్వాలని వినతిపత్రం సమర్పించారు.

# ఆత్మకూరులో పేకాట స్థావరంపై పోలీసులు దాడులు : సీఐ గంగాధర్




**ఆత్మకూరు, (రాజధాని వార్తలు):** ఆత్మకూరు సీఐ గంగాధర్ ఎస్సైలు జిలాని, శ్రీనివాసులు రెడ్డి ఇతర సిబ్బందితో కలిసి ఆత్మకూరు పట్టణంలోని పేకాట శిబిరంపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న ఆరు మందిని అదుపులోకి తీసుకొని వారి నుండి ఐదు సెల్ ఫోన్లు నాలుగు బైకులు 41,500 డబ్బులను స్వాధీన పరుచుకున్నారు. తమ జిల్లా ఎస్పీ అజితా ఆదేశాలతో తమ డిఎస్పి వేణుగోపాల్ సూచనలతో తాము తమ సిబ్బంది కలిసి మంగళవారం ఈ దాడి నిర్వహించినట్లు, పేకాట మరియు ఇతర అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టుబడిన వీరిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

# పోలీస్ అధికారులకు ప్రతిభ పురస్కారాలు

## - పతకాలు సాధించిన అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం, (రాజధాని వార్తలు):** 2024-25 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం మరియు నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీసు సేవా పతకాలలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అందించిన అత్యుత్తమ సేవలకు గాను పలువురు పోలీస్ సిబ్బందికి పతకాలు లభించాయి. పతకాలు పొందిన వారిలో అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, టౌన్ ఏసీపీ రమణమూర్తి, సిసిఆర్బీ ఏసీపీ సాంబరాజుతో పాటు పోలీస్ సిబ్బంది వున్నారు. మహోన్నత సేవ పతకం (01) ఉత్తమ సేవ పతకం (05) సేవ పతకం (64) ఉత్కృష్ట పతకాలు (12) సాధించారు. ఈ నేపథ్యంలో మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా 82 మంది పోలీస్ సిబ్బందికి పతకాలు అందజేసి అభినందించారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ఐ కామరాజు పాల్గొన్నారు.

